File Copy
Dept of Information and Public Relations, Hyd. A. P.

VISALAANDHRA, VIJAYAWADA-4. Phone 376 * * * Regd No. H- 203

విశాలాంధ్ర

20/79

సంపుటి 14 సంచిక 186] విజయవాడ • 21-9-1964 సోమవారం [4 పేజీలు 7 పై.

'విశాలాంధ్ర'
చందా వివరాలు

	ఏజంటుద్వారా	పోస్టుద్వారా
సంవత్సరం	28 00	30 00
ఆరు మాసాలు	14 00	15 00
మూడు మాసాలు	7 00	7 75
ఒక మాసం	2 40	2 60

తమ జీతాల తగ్గింపుకు ఉన్నతాధికారుల నిర్ణయం

ఆదాయంలో వ్యత్యాసాల తగ్గింపుకు ఘనాలో సాగుతున్న ఉద్యమం

అక్రా, సెప్టెంబరు 20

తక్కువ వేతనాలుగల కార్మికులకు ఎక్కువ వేతనాలు గలవారికి మధ్యగల వ్యత్యాసాలు తగ్గించడానికై ఘనాలో మంత్రులు మొదలుకొని ఉన్నతోద్యోగుల వరకు గల ప్రముఖులు తమ జీతాల్లో 50 శాతం తగ్గించుకొంటూవున్నారని "మన్రోవియా" వార్తిక నేడు వెల్లడించింది

"ప్రాదేశిక వివాదాల పరిష్కారానికి బలప్రయోగం కూడదు"

భారత-సోవియట్ యూనియన్‌ల సంయుక్త ప్రకటన

విభిన్న సాంఘిక రాజకీయ వ్యవస్థలుగల దేశాలమధ్య శాంతియుత సహజీవనమే శరణ్యమని ఉద్ఘాటన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 19

ప్రాదేశిక వివాదాలను బలప్రయోగంద్వారా కాక, శాంతియుత పద్ధతులద్వారానే పరిష్కరించుకోవాలని భారత-సోవియట్ దేశాలు నేడు తమ సంయుక్త ప్రకటనలో స్పష్టీకరించాయి

విభిన్న రాజకీయ, సాంఘిక వ్యవస్థలుగల దేశాల మధ్య శాంతియుత సహజీవన విధానం ఒక్కటే మార్గమని, అది కానిపక్షంలో విధ్వంసకర అణు యుద్ధమే ప్రత్యామ్నాయ మార్గం కాగలదని ఉభయ దేశాలు హెచ్చరించాయి

భారత రాష్ట్రపతి రాధాకృష్ణ సోవియట్ యూనియన్ పర్యటన ముగిసిన సందర్భంలో ఈ ప్రకటన వెలువడింది

దేశాలమధ్య భూభాగాలకు సంబంధించిన వివాదాలను శాంతియుత పద్ధతుల ద్వారానే పరిష్కరించుకోవాలని ఉభయ దేశాలు ఉద్ఘాటించాయి

ఆయా దేశాలు తమ భూభాగాల, సరిహద్దు వివాదాలను పరిష్కరించు కునేందుకు గాను బలప్రయోగానికి స్వస్తి పలుకుతామని. చారిత్రకంగా ఏర్పడిన సరిహద్దులకు తగిన ప్రాముఖ్యత నివ్వగలమని ఒక అంతర్జాతీయ ఒప్పందం జరగాలంటూ గత డిశంబరులో సోవియట్ ప్రధాని కృశ్చేవ్‌చేసిన ప్రతిపాదనను ఈ సందర్భంలో భారతదేశం బలపరచింది.

ఆగ్నేయాసియాలో ఈ మధ్య సంభవించిన పరిణామాలను ప్రస్తావిస్తూ అక్కడ పరిస్థితి మరింత అధ్వాన్నమయినందున ఉభయదేశాలు ఆందోళనను వ్యక్తంచేశాయి. ఆగ్నేయాసియా సమస్యలు, ఆ ప్రాంతాల ప్రజల ప్రయోజనాల దృష్ట్యా శాంతియుతంగా పరిష్కారం కాగలవనే ఆశాభావాన్ని ప్రకటించాయి

వివిధ దేశాలమధ్య స్నేహ సహకారాలను పెంపొందించేందుకు, అంతర్జాతీయ సమస్యలను పరిష్కరించేందుకు త్వరలో జరుగనున్న ఆసియ దేశాల మహాసభ తోడ్పడగలదనే ఆశాభావాన్ని ఉభయ దేశాలు వ్యక్తం చేశాయి

త్వరలో జరుగనున్న ఆసియా - ఆఫ్రికా దేశాల మహాసభను ఉభయ దేశాలు బలపరచాయి వలసవిధాన నిర్మూలనకు, శాంతికి సాగే పోరాటంలో ఆసియా ఆఫ్రికా దేశాల సంఘీభావాన్ని ఐక్యతను పటిష్ఠం చేసేందుకు ఈ మహాసభ దోహదం చేయగలదనే ఆశను కూడ ఉభయదేశాలు ప్రకటించాయి

శ్రీ త్రిశేషులు జవహర్‌లాల్ నెహ్రూ అనుసరించిన అలీన విధానాన్ని, సోవియట్ తదితర శాంతికాముక దేశాలతో గల స్నేహసంబంధాలను శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి నాయకత్వానగల కొత్త భారత మంత్రివర్గం కొనసాగించేందుకు నిర్ణయించుకున్నందుకు సోవియట్ యూనియన్ హర్షాన్ని ప్రకటించింది.

ప్రధాని శ్రీ శాస్త్రి సోవియట్ సందర్శనకై ఆసక్తితో ఎదురు చూస్తున్నామని సోవియట్ యూనియన్ ప్రకటించింది.

రాష్ట్రపతి రాధాకృష్ణ ఆహ్వానాన్ని అమోదిస్తూ తగిన సమయంలో భారత దేశాన్ని సందర్శించగలమని సోవియట్ అధ్యక్షులు మికోయాన్, ప్రధానికృశ్చేవ్‌లు బాగ్దాదం చేశారు.

నిరాయుధీకరణ, జాతి విద్వేష వ్యతిరేక విధానం, ఇతర దేశాల భూభాగాల నుండి విదేశీ సైనికుల ఉపసంహరణ, విదేశీ సైనిక స్థావరాల రద్దు ప్రచండంలోని వివిధ ప్రాంతాలలో నిప్పైనిక మండలాల స్థాపన మున్నగు వివిధ సమస్యలపై ఉభయ దేశాల మధ్య ఏకాభిప్రాయం ఉన్నదని సంయుక్త ప్రకటన స్పష్టీకరించింది.

శాంతిని పరిరక్షించటంలోను పటిష్ఠం చేయటంలోను సోవియట్ ప్రభుత్వం, ప్రధాని కృశ్చేవ్ కావిస్తున్న మహత్తర కృషికి భారత ప్రజలు, భారత ప్రభుత్వం తమ గాఢ అభినందనలను తెలిపారు ముఖ్యంగా అణ్వస్త్ర పరీక్షల పాక్షిక నిషేధ ఒప్పందం సాధించటంలో సోవియట్ యూనియన్ వహించిన ప్రముఖ పాత్రను భారతదేశం కొనియాడింది

సంపూర్ణ సార్వత్రిక నిరాయుధీకరణ, జర్మనీ సమస్య వలస విధాన అవశేషాలని మ్మూలనలాంటి ప్రధాన సమస్యలు ఇంకా పరిష్కారం కానందుకు ఉభయ దేశాలు ఆందోళనను ప్రకటించాయి ఈ సమస్యల పరిష్కారానికి శాంతికాముక దేశాలు ప్రజలు తదేక కృషి జరపాలని సంయుక్త ప్రకటన కోరింది.

సార్వత్రిక, సంపూర్ణ నిరాయుధీకరణ లక్ష్యాన్ని సాధించేందుకుతోడ్పడే లేదా మార్గం సుగమంచేసే పాక్షిక ఒప్పందాలకు ఉభయ దేశాలు తగినంత ప్రాముఖ్యత నిస్తున్నాయి

స్థిరమైన శాంతిని సాధించాలన్న జర్మనీ సమస్యను శాంతియుతంగా పరిష్కరించటం ద్వారా రెండవ ప్రపంచ యుద్ధం అవశేషాలను నిర్మూలించే లక్ష్యంతో ప్రయత్నాలను ద్విగుణీకృతం చేయవలసిన అవసరం ఉందని ఉభయ దేశాలు విశ్వసిస్తున్నాయి జర్మనీ శాంతిసంధి ప్రాతిపదికపై పశ్చిమ బెర్లిన్‌ను నిష్పైనిక స్వేచ్ఛానగరంగా చేయటమే నేటి యావత్ అంతర్జాతీయ పరిస్థితి పెడగామటానికి ముఖ్యమైన పటన అని సోవియట్ యూనియన్ విశ్వసించుతుంది.

ప్రస్తుతం రెండు జర్మనీ దేశాలున్న వాస్తవాన్ని విస్మరి దలేమని, సరిహద్దులనుమార్చేందుకు ఎటువంటి ప్రయత్నం జరిగినా ప్రమాదకర దుష్పరిణామాలు సంభవించగలవని, అన్ని పక్షాల సంప్రతింపులు జరపటంద్వారానే జర్మనీ సమస్య శాంతియుతంగా పరిష్కారంకావలసిన అవసరంవుందని 1961 సెప్టెంబరులో మాస్కోలో పండిట్ నెహ్రూచేసిన ప్రకటనను భారతదేశం పునరుద్ఘాటించింది.

దక్షిణ ఆఫ్రికా ప్రభుత్వం సాగిస్తున్న జాతివివక్ష విధానాన్ని ఉభయ దేశాలు ఖండించాయి. జాతి వివక్ష విధానం మానవజాతి పట్ల మహాఎదారమని, దక్షిణ ఆఫ్రికా ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం బారస ప్రణాళిక లక్ష్యానికి పూర్తిగా విరుద్ధమని సంయుక్త ప్రకటన స్పష్టీకరించింది. ఈ ప్రభుత్వంతో సహకారాన్ని నిలిపివేయ వలసిందిగా బారస చేసిన

(మిగతా 6 వ పేజీలో)

నికిటా కృశ్చేవ్‌కు రాష్ట్రపతి అభినందన

మాస్కో, సెప్టెంబరు 19

మాస్కోనుండి లండన్‌కు విమానంలో ప్రయాణిస్తూ రాష్ట్రపతి రాధాకృష్ణ నేడు సోవియటు ప్రధాని నికిటా కృశ్చేవ్‌కు అభినందన సందేశం తెలిపారని టాస్ వార్తా సంస్థ ప్రకటించింది.

తాము వున్నది కొద్దిరోజులే అయినా శ్రీ నికిటా కృశ్చేవ్ నాయకత్వాన సోవియట్ యూనియను పొందిన విజయాలూ, మార్పులూ తన నెంతో ముగ్ధుణ్ణిచేశాయని ఆయన తమ సందేశంలో అభివర్ణించారు.

శాంతిని బలపరచేటందుకు చేస్తున్న కృషిలో శ్రీ కృశ్చేవ్ విజయాన్ని కాంక్షించారు.

సైప్రస్‌కు రష్యా అండ

మాస్కో, సెప్టెంబరు 19

సైప్రస్‌కు సైనిక తదితర సహాయం చేయడానికి సోవియట్ ప్రధాని కృశ్చేవ్ అంగీకరించారని సైప్రస్ మంత్రి ఒకరు నేడిక్కడ ప్రకటించారు.

నేటి ఉదయం ఇక్కడ క్రెమ్లిన్‌లో కృశ్చేవ్‌తో గంటకుపైగా సంభాషణలుజరిపిన సైప్రస్ వాణిజ్య మంత్రి అరోస్టోస్ విలేకరులతో మాట్లాడుతూ సంభాషణలతో తాను పూర్తిగాసంతృప్తిచెందినటుచెప్పారు

బ్యాంకుల జాతీయకరణ అవసరం

ఢిల్లీ సర్వేలో వెల్లడైన బహుజనాభిప్రాయం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 20

ఢిల్లీలోని ఒక ప్రయివేటు సంస్థ యిటీవల బ్యాంకుల జాతీయకరణ సమస్యపై ప్రజాభిప్రాయ సేకరణ జరిపింది.

ఈవిషయంపై తమ అభిప్రాయాన్ని వెల్లడించిన వారిలో నూటికి 83 మంది బ్యాంకుల జాతీయకరణ అవసరమని చెప్పారు. ఈ పరిక్రమ జాతీయకరణద్వారా దేశ అభివృద్ధి పథకాలకు హెచ్చు వనరులు లభిస్తవనీ, ప్రయివేటు సంస్థల అక్రమాలకు అస్కారంలేకుండా పోతుందనీ వీరు చెప్పారు. ప్రజల సొత్తుకు భద్రత చేకూరుతుందని కూడా వీరు భావిస్తూవున్నారు

జాతీయకరణ పరిధంగా బ్యాంకింగ్ పరిక్రమ నిర్వహణలో అసమర్థత పెచ్చరిల్లుతుందని, మిగతావారు చెప్పారు.

కేరళలో కామరాజ్

ఎర్నాకులం, సెప్టెంబరు 19

శ్రీ యు యన్ ఢేబర్‌తో కలిసి కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్ మద్రాసునుండి నేడుదయం ఇక్కడికి వచ్చారు. ఆయన నది రోజులపాటు కేరళలో పర్యటిస్తారు.

శ్రీ కామరాజ్‌కు విమానాశ్రయంలో కేరళ ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్ష ప్రభృతులు స్వాగత మిచ్చారు.

రానున్న ఎన్నికలదృష్ట్యా రాష్ట్ర కాంగ్రెస్ నిర్మాణానికి సంబంధించిన సమస్యలను పరిశీలించి తగు తర్యలు తీసుకొనేందుకు తా నిక్కడికి వచ్చినట్లు శ్రీ కామరాజ్ పత్రికలవారికి తెలియజేశారు.

తిరుగుబాటు కాంగ్రెస్ వారితోసహా ఎవ్వరైనా తన్ను కలుసుకో వచ్చునని అందుకు తాను సిద్ధంగా వున్నానని అన్నాడు.

కేరళ ప్రదేశ్ కాంగ్రెస్ సంక్షోభానికి శ్రీ కామరాజ్ బాధ్యుడనే ఆరోపణను గురించి ఏమంటారని ప్రశ్నించగా, దేశమంతటా నేడు వ్యాపించిన సంక్షోభానికి కూడ తనదే బాధ్యతఅని నవ్వుతూ సమాధానమిచ్చాడు

ఎన్నికలకు రాష్ట్ర కాంగ్రెస్‌ను సన్నద్ధం చేయటానికి తాను కృషి చేయగలనన్నాడు

బందరులో హర్తాళ్ సన్నాహం

'విశాలాంధ్ర'కు 100 చందాలు చేర్పించాలని కమ్యూనిస్టు పార్టీ నిర్ణయం

బందరు, సెప్టెంబరు 19

బందరు పట్టణ కమ్యూనిస్టు కమిటీ విస్తృత సమావేశం నిన్నరాత్రి పార్టీ కార్యాలయంలో శ్రీ యన్. వి. రాఘవయ్యగారి ఆధ్యక్షతను జరిగింది. ఆహార సమస్య, ధరలు విపరీతంగా పెరిగిపోవుట, సత్యాగ్రహం, కార్మికవర్గ ఆందోళన వగైరాల సమీక్ష చేసిన తరువాత, ఆర్. టి. సి. పనివారి న్యాయమయిన కోర్కెలు నంగీకరించి, సమ్మెను నివారించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తిచేస్తూ తీర్మానించాడు.

బందరు పట్టణంలో 25 వ తేదీన హర్తాళ్, ప్రదర్శనలను కార్మికసంస్థల ఆధ్వర్యాన జయప్రదంగా జరుపుటకు కృషి చెయ్యాలని ఎక్కువమందికార్మికుల్ని, ప్రజల్ని సమీకరించాలని తీర్మానించారు కార్యక్రమాన్ని జయప్రదంగా జరుపుటకు శ్రీ కుంచేటి సుబ్బారావు కన్వీనరుగా, శ్రీ పుప్పాల రాఘవయ్య శ్రీ మెట్ల వీరయ్య శ్రీ టి. భవతిరావు. శ్రీ యన్ వి. రాఘవయ్య. శ్రీ యం. శ్రీహరిరావుగార్లతో ఉపసంఘాన్ని నియమించారు.

కార్మికుల ప్రజల హక్కులకొరకు నిరంతరం ఆందోళన జరుపుతున్న విశాలాంధ్ర పత్రికకు బందరు పట్టణంలో 100 చందాలు చేర్పించాలనీ, ఈ చందాల కార్యక్రమంలో పార్టీ సభ్యులంతా పాలొనాలనీ, అని కార్మికసంస్థ ప్రతిపేట విరివిగా పత్రికలు వచ్చే యేర్పాట్లు చెయ్యాలనీ, తీర్మానించారు.

దీనికై అయిదురితో మరొక కమిటీని నియమించారు. (వి. వి.)

గుంటూరులో హర్తాళ్‌కు ఎస్. ఎస్. పి. వారి సన్నాహాలు

గుంటూరు, సెప్టెంబరు 18

గుంటూరు జిల్లా, నగర సంయుక్త సోషలిస్టుపార్టీ కమిటీల సంయుక్త సమావేశం శ్రీ మోదుగుల పానిరెడి (అడ్వకేటు) గారి గృహంలో సెప్టెంబరు 18 న జరిగినది

సెప్టెంబరు 25 న హర్తాళ్‌ను నగరంలో ఉధృతవాతావరణంలో విజయవంతం చేయడానికి కమ్యూనిస్టుపార్టీ, కార్మిక సంఘాలతోకలిసి ఏర్పడిన కార్యాచరణ సమితిలో సంయుక్త సోషలిస్టుపార్టీ భాగస్వామ్యం వహించడానికి అంగీకరించారు.

గుంటూరుపట్టణ రజకుల కోర్కెలను పురపాలక సంఘమువారు గుర్తించి వెంటనే వాటిని అమలు జరుపవలసిందిగా కోరారు.

కొంతకాలంగా చెబుతున్న విషయాల్ని ప్రభుత్వ ప్రకటనలో వ్రస్తావించారు.

మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాలతో చేసిన విధంగానే సూచిక నద్దుబాటు గురించి యీ కమిటీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తుందనికూడా యీ ప్రకటనలోవుంది.

గుజరాత్ భావనగర్ జిల్లా భారీనదికి ఒక్కసారిగా వరద రావడంవలన 16 మంది కొట్టుకొనిపోయినట్లు తెలుస్తూంది.

హర్తాళ్‌కు పెద్దాపురం ఎస్.ఎస్.పి. సన్నాహం

పెద్దాపురం సెప్టెంబరు 19

రాష్ట్రసంయుక్త సోషలిస్టుపార్టీ సంయుక్త కార్యదర్శి శ్రీ చిల్లా అప్పారావురెడ్డిగారి అధ్యక్షతను పెద్దాపురం సంయుక్త సోషలిస్టుపార్టీ కార్యకర్తల సమావేశం 10 న జరిగింది.

శ్రీ పుప్పాల వెంకటస్వామి అధ్యక్షులుగా పట్టణ ఎస్ ఎస్ పి. కమిటీని ఎన్నుకొన్నారు.

ఆహార సమస్యపై భారత సంయుక్తసోషలిస్టు పార్టీ సెప్టెంబరు 25 న హర్తాళ్ జరపాలని యిచ్చిన పిలుపుకు హర్ద ఆమోదములను తెలియపరచుటకూ అందుకు సంబంధించిన కార్యక్రమమును నిర్ణయించుటకు, వివిధ పార్టీలతో సంప్రదించుటకు ఒక కార్యాచరణ కమిటీని ఎన్నుకున్నారు.

భారత-ఇరాక్ వర్తకాభివృద్ధికి సంప్రతింపులు

బాగ్దాద్, సెప్టెంబరు 19

ఉభయదేశాలమధ్య వర్తకాన్ని మరింత పెంపొందించేందుకు తగినట్లుగా 1962 భారత-ఇరాక్ వర్తక ఒప్పందికను సవరించడం గురించి ఉభయదేశాల ప్రభుత్వాల మధ్య త్వరలోనే సంప్రదింపులు ప్రారంభం కాగలవని ఇరాక్ ఆర్థికమంత్రి అజీజ్ అలీ హాఫిజ్ నేడిక్కడ తెలిపారు ఈ సంప్రతింపులు బాగ్దాద్‌లోగాని, ఢిల్లీలోగాని జరుగుతాయనిఅన్నారు.

జీవనవ్యయ సూచి దర్యాప్తుకు కమిటీ

ఆంధ్ర ప్రభుత్వంచే నియామకం: కార్మికవర్గం ఆందోళనకు తొలివిజయం

హైదరాబాద్, సెప్టెంబరు 19

జీవనవ్యయ సూచికల దర్యాప్తుకోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒక దర్యాప్తు సంఘాన్ని నియమించింది 1960 ప్రాతిపదికగా తయారుచేస్తున్న కొత్త సూచికను పాత సూచికతో సర్దుబాటు చేయడం ఎలా అనే అంశాన్ని ఈ కమిటీ పరిశీలిస్తుంది

ఆర్థిక గణాంక సమాచార సంస్థ యిప్పుడు 1960 సంవత్సరం ప్రాతిపదికగా సూచికలను తయారు చేస్తూవుంది.

ఈ కమిటికి ఇండియన్ యిన్స్టిట్యూట్ ఆఫ్ ఎకనామిక్స్ డైరెక్టరు, ప్రొఫెసర్ యస్ వి. అయ్యర్ అధ్యక్షులుగా వుంటారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం గణాంకవిభాగం అధిపతి ప్రొఫెసర్ కె నాగభూషణం, గుంటూరు బి యల్ టి డి పీరియా పర్సనల్ మేనేజర్ శ్రీ ఆర్ రమానందరావు, విద్యుద్వుక్తి పనివారి యూనియన్ అధ్యక్షులు శ్రీ బి యస్ మహదేవ్‌సింగ్ సభ్యులుగా వుంటారు.

ఈ కమిటీ డిసెంబర్‌లోగా తన వివేదికను ప్రభుత్వానికి సమర్పించాలివుంది.

ఆర్థిక గణాంక బ్యూరో తయారుచేస్తున్న జీవన వ్యయ సూచికలు అవాస్తవికంగా వుంటున్నవనీ వీటి తయారీలో క్రమపాతి ఏదిక లోపిస్తున్నదనీ, కార్మికసంస్థలు యిటీవల తింపులు జరిగిన తరువాత తూర్పు పశ్చిమ జర్మనీలమధ్య శాంతిసంధి జరగాలని కూడా కోరాయి

విముక్తి పోరాటాలకు సోవియట్ సహాయం

ప్రపంచ యువజన ప్రతినిధులకు శ్రీ కృశ్చేవ్ వాగ్దానం

మాస్కో, సెప్టెంబరు 19

వలసపెత్తనం నుంచి స్వేచ్ఛకోసం పోరాడుతున్న దేశాలు ఆయుధాలు కావాలంటే సోవియట్ యూనియను సహాయపడుతు దని నేడు సోవియట్ ప్రధాని నికిటా కృశ్చేవ్ ప్రపంచ యువజన సదస్సులో అన్నాడు

"తమ పోరాటంలో ఆయుధాల సహాయం కావాలనుకొంటే సోదర భావ తో చర్చించి సహాయ పడడానికి మేము సిద్ధంగావున్నాము

సదస్సుకు వచ్చిన వేయి మంది ప్రతినిధులకు చేసిన విందులో ఆయన ప్రసంగిస్తూ తాను జపాను పార్లమెంటు సభ్యులతో మానవజాతినే నిర్మూలించగల ఆయుధం తమవద్ద వున్నదని చెప్పలేదన్నాడు అటువంటి వార్తను పుట్టించినందుకు పాశ్చాత్య పాత్రికేయులను విమర్శించాడు.

"మానవజాతిని నిర్మూలించడానికి అణు హైడ్రోజను బాంబులు చాలవని ఆ మారణాయుధం గురించి చెప్పానా ?

గత సోమవారం తాను సైన్య నౌకా, విమాన కాఫిలాకాలతోనూ, కాష్ఠ సేత్తలతోనూ మాస్కోకు ఒక గంట ప్రయాణంలో వున్న ఒక ప్రదేశంలో గడిపి వచ్చాను విజపాన పార్లమెంటు సభ్యులతో చెప్పానన్నాడు

నేను అణుబాంబులూ చూడలేదు హైడ్రోజన్ బాంబులూ చూడలేదు '

ప్రపంచ కమ్యూనిస్టు పార్టీల సమావేశం ఆవశ్యకత

తూర్పుజర్మనీ - బల్గేరియా ప్రకటన

సోఫియా, సెప్టెంబరు 19

పాదాయమయినంత త్వరలో ప్రపంచ కమ్యూనిస్టు పార్టీల సమావేశం జరపాలని సోవియట్ చేసిన ప్రతిపాదనను తాము బలపరుస్తున్నామని బల్గేరియా, తూర్పు జర్మనీలు నేడొక సంయుక్త ప్రకటనలో తెలిపాయి.

తూర్పు జర్మనీ అధ్యక్షులూ కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి అయిన వాల్టర్ ఉల్బ్రిక్టు నాయకత్వాన బల్గేరియా రాజధాని సోఫియా వచ్చిన ప్రతినిధివర్గం బల్గేరియా నాయకులతో ఎనిమిది రోజులపాటు జరిపిన చర్చల అనంతరం ఈ సంయుక్త ప్రకటన వెలువడింది

చైనా కమ్యూనిస్టుపార్టీ నాయకులు సాగిస్తూన్న సోవియట్ వ్యతిరేక నిందా ప్రచారాన్ని కూడా ఈ ప్రకటనలో ఖండించారు

సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటానికి చైనా నాయకుల కార్యకలాపాలు ఆటంకమనీ కమ్యూనిస్టు ఉద్యమ ఐక్యతకు భంగకరమనీ ఖండించారు

అల్బానియన్ కూటమి వార్సాసంధి దేశాల మధ్య నిరాక్రమణ సంధి జరగాలని సోవియట్ చెసిన ప్రతిపాదనను జెనీవా నిరాయుధీకరణ సమావేశం గురించి, బారస సంస్థను గురించీ చేసిన ప్రతిపాదనలను కూడా ఈ రెండు దేశాలూ పూర్తిగా బలపరిచాయి

పరిసమానత్వం ప్రాతిపదికపై సంప్రతింపులు జరిపి తమ సమస్యలు పరిష్కరించుకోవాలని తూర్పు జర్మనీ, పశ్చిమ జర్మనీలు పిలుపునిచ్చాయి

పరిపాలనా వ్యవస్థలో సంస్కరణలఆవశ్యకత

భోపాల్‌లో శ్రీ నందా వివరణ

భోపాల్ సెప్టెంబరు 20

సోషలిస్టు ప్రజాస్వామ్య లక్ష్యాన్ని సాధించేటందుకు పరిపాలనా యంత్రాన్ని సంస్కరించడం అవసరమని హోం మంత్రి శ్రీ గుల్జారిలాల్ నందా నిన్న యిక్కడ మధ్యమండలి సమితి 7 వ సమావేశానికి అధ్యక్షత వహిస్తూ చెప్పాడు

మధ్యప్రదేశ్ ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాలు చేరివున్న యీ మండలి సమావేశం నిన్ననే ఇక్కడ ప్రారంభమైంది.

సంవత్సర ప్రణాళికల ద్వారా పారిశ్రామిక ఆర్థిక రంగాలలో అనేక లక్ష్యాలను నిర్వచించుకొని వాటిని సాధించే కృషి జరుపుతున్నప్పుడు పరిపాలనా యంత్రాంగం విస్తరించుతుంది. ప్రజా జీవితంలోని అన్ని రంగాలతో యీ యంత్రాంగానికి సంబంధం ఏర్పడుతుంది వాటిపై దాని ప్రభావం పడుతుంది అందుకని యీ యంత్రాంగాన్ని సమర్థవంతంగానూ, సజీవంగానూ రూపొందించాలి పరిపాలనా యంత్రం పౌర జీవితాన్ని మొరటుగా కాకుండా అతి సున్నితంగా మారనివ్వాలి

(మిగతా 2 వ పేజీలో)

శాంతి సాధన కృషిలో భారతసోవియట్ మైత్రి

టెలివిజన్ గోష్ఠిలో రాష్ట్రపతి ప్రసంగం

మాస్కో సెప్టెంబరు 19

"శాంతి సాధన కృషిలో భారతదేశమూ, సోవియట్ యూనియను మైత్రితో వున్నాయి' అంటూ నేడు రాష్ట్రపతి రాధాకృష్ణ మాస్కోలో టెలివిజన్‌లో ప్రసంగించారు

తన ఇరుగు పొరుగుల శత్రువులనుగా కానించే దురహంకారపూరిత జాత్యభిమానాన్ని ఖండిస్తూ అటువంటి తప్పుడుధోరణి నష్టకరం అన్నాడు. విదేశీ జోక్యాదులు బాల్యదశలోనే సోవియట్ విప్లవాన్ని నిర్మూలించడానికి ప్రయత్నించి విఫలులైనాక లెనిన్ సోవియట్ యూనియనుకు ఒక ఆదర్శం కల్పించారని రాష్ట్రపతి అభినందించాడు

"సోవియట్ ప్రభుత్వం, అధ్యక్షులు మికోయాన్, ప్రధాని కృశ్చేవ్‌ల ఆహ్వానంమీద నేను మళ్ళీ ఇక్కడికి వచ్చాను చాల సంతోషంగా వుంది నేనూ నాతోడివారూ ఎక్కడికి వెళ్ళినా హృదయపూర్వకమైన స్వాగతం లభించింది. సోవియట్ నాయకులతో ముఖ్యంగా అధ్యక్షుడు మికోయాన్ ప్రధాని కృశ్చేవ్‌లతో పలుమార్లు మాట్లాడాం. ఆ చర్చలు హృదయపూర్వకంగా, సుహృద్భావ పూర్వకంగా, దాపరికం లేకుండా సాగాయి. వాటినుంచి మా కెంతో ఉపయోగం కలిగింది.

సజీవసమాజ వ్యవస్థలలో మార్పు సహజం. మీ సమాజం కూడా తనను దీర్ఘజీవితంతోముఖ్యంగాగడచినసంవత్సరాలలో ఎంతో మార్పు చెందింది. 1917 విప్లవం రాక తప్పనిదై వుండాలి అంత క్రితంవున్న ప్రభుత్వమా విరంకుశం. చర్చిధూ వట్టి అవినీతి భరితం దేశమంతా దుర్భర దారిద్ర్యంలో వుంది. ప్రథమ ప్రపంచ యుద్ధంలో దేశం పరాజితమయి విధ్వస్తమయి వుంది ఈ పటనలన్నీ మీ సమాజాన్ని విధ్వంసాభిముఖం చేశాయి

"అటువంటి సమయంలో లెనిన్ రంగం మీదికి వచ్చారు జీవితాని కో గమ్యం చూపారు. దేశంలో అంతర్యుద్ధం వచ్చింది. ఆయాతన ప్రతిక్రాన్ని పట్టుకతోనే గొంతులనుమడానికి విదేశీయోక్యంధారులు ప్రయత్నించారు మరల 1941 లో దురాక్రమణ భర్తనో, తండ్రినో కొడుకునో కోల్పోయి వుండని కుటుంబమేలేదు మీ దేశంలో

'శాంతికోసం మీదుచూపే ఆదుర్దానూ, నిరాయుధీకరణకు మీరుచేసే ప్రతిపాదనలనూ మీ నాయకులుబలపరుస్తున్నారు ఏంగెల్సు రమారమి 70 సంవత్సరాలకు "యూరప్ అప్పు విసర్జన చేయగలదా" అనే విషయంమీద వరసన కొన్ని వ్యాసాలు వ్రాశారు.

"—కిని విని ఎదుగనంతగా యూరపు అంతా ఆయుధాలు కూర్చుకొంటూంది ప్రతి బలోపేయ రాజ్యమూ మిగిలినవానిని మించి సైనికన్నాహాలు చేసుకొని యుద్ధానికి సన్నద్ధంగా వుండాలని ప్రయత్నిస్తూంది జర్మనీ ప్రాన్సు రష్యాలు ఒకదాన నొకటి మించిపోతూన్నాయి అటువంటి పరిస్థితులలో నిరాయుధీకరణను గురించి మాట్లాడడం మూర్ఖత్వం కాదా - అని ప్రశ్నించుకొని ఆయనే సమాధానం ఇచ్చాడు.

నిరాయుధీకరణ, తద్వారా సుస్థిర శాంతిసాధ్యమని నా అభిప్రాయం అన్నాడు డెబ్బయ్యేళ్ళ క్రితం అన్నాడీమాట ఏంగెల్సు

సాంకేతికంగా సాధించిన మహత్తర విజయాలనుపయోగించి సాగించే యుద్ధం ఎందరి మారణానికో కారణం అవుతుందనీ, అది ఒక మహా పరాధమే గాక, మానవజాతి పునాదులనే నిర్మూలించగలదనీ 1918 లోనే లెనిన్ అన్నారు మారణాయుధాలలోకి అణుబాంబుకంటా అణ్వాయుధం వచ్చి చేరనే లేదు

"మనం యుద్ధాన్ని వ్రస్తుతించి దానిలో పాల్గొనకుండ మహోన్నత కర్తవ్యంపేర్కొనే సమయాలు కూడా లేకపోలేదు. ఈ వేళ

(మిగతా 6 వ పేజీలో)

కృష్ణలో వరద

మచిలీపట్నం సెప్టెంబర్ 19

కృష్ణానదిలో వరద వస్తూంది. పులిగడ్డ అక్విడక్టు మీదుగా నీరు పొర్లి పారుతూంది

ప్రమాద స్థాయికి మూడంగుళాలు దిగువ తరకు నీరు పొంగింది. (14 అ 9 అంగుళాలు.)

(మూ)లోకం

"మా భవిష్యత్తు సంగతి అటుంచి నేనా క్యూలో నిలబడితే నియ్యం నా వరకూ వస్తాయంటారా ?"

కృష్ణలంకలో బహిరంగ సభ

20 వ తేదీ ఆదివారం రాత్రి 8½ గంటలకు

కృష్ణలంక అగ్నిప్రమాదం కేసులో శ్రీయుతులు దలసాని వెంకటరత్నం, రజాక్ గార్లు నిర్దోషులుగా విడుదలై వచ్చిన సందర్భంలో, పట్టణ కమ్యూనిస్టు సమితి ఆధ్వర్యాన ఈ నెల 20 వ తేదీ ఆదివారం రాత్రి 8½ గంటలకు కృష్ణలంకలో బహిరంగసభ జరుగుతుంది. వారికి సన్మానం కూడా జరుగుతుంది.

ఈ బహిరంగసభలో రాష్ట్ర కమ్యూనిస్టు నాయకులు శ్రీయుతులు తమ్మారెడ్డి సత్యనారాయణ, కాట్రగడ్డ రాజగోపాలరావు మున్నగువారు ఉపన్యసిస్తారు.

21 న సూర్యారావుపేట సెంటరులో

శ్రీయుతులు దలసాని వెంకటరత్నం, రజాక్ గార్ల సన్మానార్థం ఈనెల 21 వ తేదీ సోమవారం రాత్రి 8½ గంటలకు సూర్యారావుపేట సెంటరులో బహిరంగసభ జరుగుతుంది. రాష్ట్ర కమ్యూనిస్టు నాయకులు శ్రీయుతులు కాట్రగడ్డ రాజగోపాలరావు, తమ్మారెడ్డి సత్యనారాయణ, పట్టణ కమ్యూనిస్టు నాయకులు శ్రీ టి వెంకటేశ్వరరావు ఉపన్యసిస్తారు.

విశాలాంధ్ర

భారత - సోవియట్ స్నేహ చరిత్రలో నూతనాధ్యాయం

భారత రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ సోవియట్ పర్యటన అత్యంత జయప్రదంగా ముగిసింది సోవియట్ రాజధాని మాస్కో నగరంలో సోవియట్ అధ్యక్షులు మికోయాన్, ప్రధాన మంత్రి కృశ్చేవ్ లతోసహా సోవియట్ యూనియన్ ప్రభుత్వాధినేతలు ఎనలేని ఉత్సాహంతో అత్యంత అదరాభిమానాలతో భారత రాష్ట్రపతిని ఆహ్వానించారు ఈ తొమ్మిది రోజుల పర్యటనలో రాష్ట్రపతి ఎవటికి వెళ్ళినా భారతదేశ ప్రజల యెడల సోవియట్ ప్రజలకున్న గౌరవ మర్యాదలను, భారత - సోవియట్ మైత్రి యెడల వారికున్న గాఢాభిమానాన్ని వ్యక్తం చేశారు అందుచేతనే పి టి ఐ, విలేకరి వర్ణించినట్లుగా ఉభయ దేశాలమధ్య స్నేహ సంబంధాల చరిత్రలో నూతనాధ్యాయం రాష్ట్రపతి పర్యటనతో ప్రారంభమైనట్లు మనం ఆశించవచ్చు.

రాష్ట్రపతి రాధాకృష్ణన్ తమ ప్రసంగాలద్వారా భారతప్రజల మహోన్నత లక్ష్యాలను సోవియట్ ప్రజల ముందుంచారు.

"ఈ మధ్యనే విముక్తి చెందిన అన్నిదేశాల ప్రజలవలెనే మేము మా దేశంలో సోషలిస్టు సమాజాన్ని నిర్మించుకునేందుకు నిశ్చయించుకున్నాం దేశంలోపల పెట్టుబడిదారీ విధానానికి వ్యతిరేకంగానూ, బయట సామ్రాజ్యవాద విధానానికి వ్యతిరేకంగానూ పోరాడటమే కొత్తగా స్వాతంత్ర్యం పొందిన దేశాలకు అనుసరించదగిన సూత్రాలు" అని రాష్ట్రపతి ప్రకటించారు. కీర్తిశేషులైన జవహర్ లాల్ నెహ్రూ రూపొందించిన భారత - సోవియట్ మైత్రి సంబంధాలు మరింత బలపడతాయనీ, ప్రపంచశాంతి రక్షణకు దోహదకారి కాగలవని ఎలుగెత్తి చాటారు భారత ప్రజల మహదాశయాలనువిస్పష్టంగా తెలియజేశారు

"అంతర్జాతీయ సహకారాన్ని, స్నేహాన్ని పెంపొందింపాలనీ, ప్రపంచ శాంతిని కాపాడాలనీ, వలస విధానాన్ని పూర్తిగా తుడిచిపేయాలనీ మన ఉభయదేశాలు కోరుతున్నాయి. ప్రపంచసంస్కృతికి ఎంతో దోహదం చేసిన భారత మహాజనుల యెడ సోవియట్ ప్రజలకు అత్యంతగౌరవం వుంది. గతంలో భారత ప్రజలు సాధించిన విజయాలతోపాటు ప్రస్తుతం తమ ఆర్థిక విధానాన్ని బలపరచుకునేందుకు వారు చేస్తున్న కృషిని మేము గౌరవించుతున్నాం" అని స్వాగత సభలో ఉపన్యసించుతూ సోవియట్ అధ్యక్షులు మికోయాన్ చెప్పారు రాష్ట్రపతి గౌరవార్థం క్రెమ్లిన్ భవనంలో జరిగిన సన్మానసభలో మాట్లాడుతూ భారత దేశ అలీన విధానాన్ని సోవియట్ అధ్యక్షులు ప్రశంసించారు యుద్ధకూటాలన్నిటికీ భారతదేశాన్ని ఈడ్వాలని పశ్చిమ రాజ్యాలు జరిపిన ప్రయత్నాలను ప్రతిఘటించినందులకు అభినందించారు సోవియట్ యూనియన్‌లో నెహ్రూ పర్యటన, భారత దేశంలో కృశ్చేవ్ పర్యటన ఉభయ దేశాల మధ్య స్నేహచరిత్రకు మైలురాళ్లవంటివని అభివర్ణించారు.

'ఓల్గా, గంగామహానదులు పుట్టిన చోటనుంచి ముందుకు పోయేకొలదీ మహాప్రవాహంగా రూపొందుతున్నట్లుగానే మనమైత్రికూడా రానురాను విస్తరిల్లుతున్నది; బలపడుతున్నది గంగా ఓల్గా మహానదుల వలెనే భారత - సోవియట్ స్నేహ సంబంధాలు చిరస్థాయిగా వెలుగొందాలి"

అధ్యక్షులు మికోయాన్ వెల్లడించిన ఆకాంక్షను ఇరవై కోట్లసోవియట్ ప్రజలతోపాటు పలుబదికోట్ల భారత ప్రజలు హర్షించగలరు.

ఈ మధ్యనే భారతదేశ రక్షణకు అవసరమైన విమానాలు, ఆయుధ సామగ్రి నిమిత్తం రక్షణ మంత్రి శ్రీచవాన్ సోవియట్ యూనియన్‌కు వెళ్ళివచ్చారు ఆచట వ్యక్తమైన సుహృద్భావం మన రక్షణ శాఖలోని బ్యూరోక్రేట్ వుద్యోగులను సైతం ఆశ్చర్య చకితులను చేసింది.

ఉదాహరణకు జెట్ విమానాల కొరకు, శిక్షణ యిచ్చే జలాంతర్గామి కొరకు, సముద్ర దొంగ వ్యాపారాన్ని అరికట్టేందుకు డిస్ట్రాయర్ నౌకలకొరకు కొన్ని సంవత్సరాలుగా భారత రక్షణోద్యోగులు అమెరికా బ్రిటన్లచుట్టూ ప్రదక్షిణలు చేశారు కాని ఫలితం శూన్యం పైగా ఫలానా సామగ్రి మీ కెందుకు? మీ దేశరక్షణ పథకం ఏమిటో వివరాలు తెలుపమని ప్రశ్నించారు భారత దేశ సర్వం సహాధికారానికే తలవంపులు తెచ్చే విధంగా, భారతదేశ రక్షణకు ఉత్తరవాదులైన సైన్యాధీశులపలే అంగ్లో అమెరికన్లు విరవీగారు ఒకవైపున చైనా దురాక్రమణ నుండి కాపాడుతామనే అహంభావ పూరిత వాగ్దానాలను చేస్తూ రెండోవైపున అధునిక అయుధాలను జట్ విమానాలను ఇస్తే తమయుద్ధకూటమిలో మిత్రులైనపాకిస్తాన్ ప్రభుత్వానికి కోపం వస్తుందని వాదించారు ఆవెడద కొలగించే పేరుతో కాశ్మీరును పాకిస్తాన్‌కు ధారాదత్తం చేయమని ఒత్తిడి తెచ్చారు అవమానకరమైన ఈ ధోరణితో విసుగెత్తినందునే రక్షణమంత్రి చవాన్ సోవియట్ యూనియన్‌కు వెళ్ళవలసివచ్చింది.

అచట వారికి సోవియట్ రక్షణ మంత్రి మాలినోవస్కీ సర్వవిధాల సహాయ పడేందుకు అంగీకరించారు సుమారు 80 కోట్ల రూపాయల విలువ చేసే చిన్న టాంకులు వగైరా రక్షణ సామగ్రి కొనుగోలుకు దీర్ఘకాలపొదుపుపై చెల్లింపుకు అంగీకారం కుదిరింది. మిగ్ 21 విమానాలాప్యాక్టరీ సత్వర నిర్మాణానికి, ఈలోగా 40 జెట్ విమానాలు యివ్వడానికి ఒడంబడిక చేసుకున్నారు. అంతేగాని బ్రిటన్ అమెరికాలవలె దేశరక్షణ పథకం వివరాలను సోవియట్ యూనియన్‌లో ఎవరూ అడగలేదు రహస్యాలను తెలుసుకోవాలని, లేదా తామిచ్చే సహాయానికిగాను తమ చెప్పుచేతల్లో వుంచుకోవాలనే ప్రయత్నం ఈషణ్మాత్రం కన్పించలేదు అందుచేతనే రక్షణశాఖోద్యోగులు సోవియట్ తోడ్పాటును ఎంతో మెచ్చుకున్నారు

భారత దేశంలో పారిశ్రామికాభివృద్ధికి కీలకమైన భారీ పరిశ్రమల నిర్మాణానికి పునాది వేయడంలో యిదివరకే సోవియట్ యూనియన్ ఎంతో సహాయం పడింది. బిలాయ్ ఉక్కు కర్మాగార నిర్మాణం, రాంచీ యంత్ర నిర్మాణ ప్రాజెక్టు, దుర్గాపూర్ గనుల త్రవ్వక యంత్రాల ఫ్యాక్టరీ బరౌనీ, అంకాలేశ్వర్ నూనె శుద్ధి కర్మాగారాలు నైవేలి థర్మల్ విద్యుత్ శేంద్ర నిర్మాణం. భాక్రా వగైరా చోట్ల జలవిద్యుత్ ఉత్పాదక యంత్రాల స్థాపన, మందుల ఫ్యాక్టరీల నిర్మాణం మొదలగునవన్నీ భారతదేశానికి సోవియట్ ప్రజల తోడ్పాటుకు చిహ్నాలుగా నిలిచి వున్నాయి రాజకీయ బంధనాలు లేకుండా తక్కువ వడ్డీతో దీర్ఘకాల వాయిదాలపై తీర్చుకునే విధంగా సోవియట్ అప్పులిస్తూంది రూపాయల్లోనే చెల్లించేందుకు అవకాశమిచ్చి, ఉభయ దేశాలమధ్య ఎగుమతి దిగుమతులు పెరిగేందుకు సంపూర్ణ ప్రోత్సాహమిస్తూంది.

రాష్ట్రపతి పర్యటనానంతరం వెలువడిన ఉభయ దేశాల సంయుక్త ప్రకటనకు ఎంతో ప్రాముఖ్యత ఉంది విభిన్న రాజకీయ సాంఘిక వ్యవస్థలు గల దేశాలమధ్య శాంతియుత సహజీవనం ఒకటే ప్రపంచ శాంతి రక్షణకు మార్గమని సంయుక్త ప్రకటన స్పష్టపరచింది. ప్రాదేశిక వివాదాల పరిష్కారానికి బలప్రయోగం కూడదని శాంతియుత సంప్రదింపులద్వారా పరిష్కరించుకోవాలనీ ఉద్ఘాటించింది. రెండవ ప్రపంచ సంగ్రామ అవశేషాలైన జర్మన్ శాంతిసంధి. పశ్చిమ బెర్లిన్ నగరాన్ని స్వేచ్ఛాప్రాంతంగా గుర్తించడం వగైరా సమస్యలను శాంతియుతంగా పరిష్కరించుకోవాలని కోరింది అగ్నేయాసియాలో పరిస్థితి అధ్వాన్నమైనందుకు ఉభయదేశాలు ఆందోళనవ్యక్తం చేశాయి దక్షిణాఫ్రికా జాతి విద్వేష విధానాన్ని ఖండించాయి అణుయుద్ధ నిషేధానికి పారస్పరిక రీతి యుద్ధీకరణకు, వలస విధాన అవశేషాల నిర్మూలనకు శాంతికాముక దేశాలు ప్రజలు నిరంతర కృషి సాగించాలని కోరాయి.

సోవియట్ అధ్యక్షులైన మికోయాన్, ప్రధాని కృశ్చేవ్‌గార్లను భారతదేశంలో పర్యటించ వలసిందిగా భారత ప్రభుత్వం తరపున రాష్ట్రపతి ఆహ్వానించారు. అందుకు ఉభయులూ సమ్మతించారు. భారత ప్రధాని శాస్త్రి సోవియట్ పర్యటనకు ఎదురు చూస్తున్నామని ప్రకటించారు కాబట్టి ఉభయదేశాల్లోను ప్రభుత్వాధినేతల స్నేహ పూర్వక పర్యటనలు త్వరలోనే మరికొన్ని జరుగవచ్చు.

భారత - సోవియట్ దేశాలమధ్య స్నేహసంబంధాలు యిదే విధంగా దినదినాభివృద్ధి చెందగలవని ఉభయ ప్రజలు కాంక్షించుతారు తద్వారా సోషలిను ప్రపంచంలో భారతదేశ మైత్రి మరింత దృఢతరం కాగలదని విశ్వసించుతారు.

స్వతంత్ర ఆర్థిక వ్యవస్థా నిర్మాణానికి తోడ్పడుతున్న ప్రభుత్వరంగం

భారతదేశంలో అది నిర్వహిస్తున్న అభ్యుదయకర పాత్ర

స్వాతంత్ర్యానంతరం భారతదేశంలో ప్రభుత్వరంగ విస్తరణను గురించీ, దీని ప్రాధాన్యతను గురించీ తీవ్ర వాదోపవాదాలు సాగుతున్నాయి. మన ఆర్థిక వ్యవస్థలో ప్రభుత్వ రంగం ఒక ముఖ్య విభాగంగా వున్నదనే విషయాన్ని నే డెవరూ కాదనలేరు. కాని అది నిర్వహిస్తున్న పాత్రను గురించి పలుపురు పలువిధాలుగా అంచనా వేస్తున్నారు. రాజకీయ ఆర్థికవేత్తలలోనేకాక, అతివాద వామపక్షాలకు చెందినవారిలో కూడా ఈ విషయమై భిన్నాభిప్రాయాలున్నాయి

దేశఆర్థిక కార్యకలాపాల్లో ప్రభుత్వం ప్రత్యక్షంగా జోక్యం చేసుకోవడం, ఆర్థిక వ్యవస్థలోని కొన్ని విభాగాలలో ప్రభుత్వ రంగాన్ని నెలకొల్పడం సోషలిస్టు లక్ష్యంవైపే నేడెవరూ భావించడంలేదు కత్తిలేని అధ్వంపెట్టుబడిదారీ దేశమైన అమెరికాలోనే ప్రభుత్వ రంగంవుంది ఉండడమేకాదు పెట్టుబడి పరిమాణాన్ బట్టి చూస్తే భారతదేశంలో కన్న అక్కడే ప్రభుత్వరంగం పెద్దది. అయినప్పటికీ, మన దేశంలో కొన్ని పరిశ్రమలు ప్రభుత్వరంగానికి కేటాయించబడం అమెరికా గుత్తవర్గాలకు కోపకారణమయింది.

ప్రస్తుత దశలో, ప్రభుత్వరంగం నిర్వహించేపాత్రపై, ముఖ్యంగా దానికిగల రాజకీయ ప్రాముఖ్యతపై అతివాద వామపక్షాలకు ముఖ్యంగా కమ్యూనిస్టులలో భిన్నాభిప్రాయాలు ప్రస్ఫుటమయ్యాయి. ఈ విభిన్న దృక్పథాలు భారత కమ్యూనిస్టు పార్టీ తయారుచేసిన ముసాయిదా కార్యక్రమంలోనూ, పోటీపార్టీ వారి ముసాయిదా కార్యక్రమంలోనూ పొందుపరచబడ్డాయి.

కమ్యూనిస్టుపార్టీ కార్యక్రమం చెప్పుతున్నది ప్రస్తుత సామాజిక వ్యవస్థలో ప్రభుత్వ పరిశ్రమలు ప్రధానంగా పెట్టుబడిదారీ స్వభావం కలిగినవే. అయినప్పటికీ, మన దేశ పారిశ్రామికీకరణకూ, స్వతంత్ర ఆర్థిక వ్యవస్థా నిర్మాణానికీ తోడ్పడంలోనూ, శక్తివంతమైన గుత్త పెట్టుబడిదారీ సంస్థల అభివృద్ధిని అరికట్టడంలోనూ ప్రభుత్వ పరిశ్రమలు ఉపకరించగలవు. ఆ మేరకు అవి అభ్యుదయకరపాత్ర నిర్వహించగలవు. పోతే పోటీవాదు చెప్పేదేమంటే ప్రభుత్వరంగం కేవలం ప్రభుత్వ గుత్త పెట్టుబడిదారీ విధానం తప్ప మరేమీకాదు అది ప్రైవేటు గుత్తపెట్టుబడిదారీ సంస్థలకు తోడ్పడేందుకు స్థాపించబడింది.

పోటీపార్టీ కార్యక్రమంలో ఇలావుంది: 'ప్రభుత్వరంగం పెట్టుబడిదారీ విధానాన్ని నిర్మించేందుకు ఒక సాధనం. అది ప్రభుత్వ పెట్టుబడిదారీ విధానంతప్ప వేరేమీకాదు. తనిఖీదంగా, మందవర్గ ప్రణాళికలలో మా ప్రభుత్వరంగ నిర్మాణంతోనూ బడాబూర్జువా వర్గ నాయకత్వం పెట్టుబడిదారీ సంస్థలో ప్రారంభించిన పారిశ్రామికీకరణ కార్యక్రమం, భారతదేశంలో గుత్తపెట్టుబడిదారీ విధానం అభివృద్ధికిమార్గం సుగమంచేస్తున్నది. దాంతోపాటు, చౌకగా లభ్యమయ్యే మానవ శ్రమను తదితర ప్రకృతి సంపదను దోపిడీ చేయటం ద్వారా విదేశ సంస్థలు మన దేశాన్ని శాశ్వతంగా లూటీ జేస్తూ వుండటానికి దారి సుగమనం చేస్తున్నది"

భారత కమ్యూనిస్టు పార్టీ కార్యక్రమం దీనికి భిన్నంగా, ప్రభుత్వ రంగంవల్ల క్రియాశీలమైన పై భారీ అవలంబిస్తున్నది. ప్రభుత్వ రంగంలోని బలహీనతలను, చెడు లక్షణాలను ఒక వైపు స్పష్టం చేస్తూ, మరోవైపు దాని అభివృద్ధికర పాత్రను ఇలా అంతనా వేసింది: "పెట్టుబడిదారీ ప్రాతిపదికపైన నైనా భారతదేశ స్వతంత్ర ఆర్థికవ్యవస్థాభివృద్ధి, భారీ పరిశ్రమల నిర్మాణమూ జరగటం సామ్రాజ్యవాద ప్రయోజనాలకు వ్యతిరేకం. అందువల్లదానికి సామ్రాజ్యవాద వ్యతిరేక స్వభావం కలదు కీలక పరిశ్రమలను ప్రభుత్వ రంగానికి కేటాయించడం, రిజర్వు బ్యాంకు, ఇంపీరియల్, బ్యాంకు, విమానయానం, జీవితబీమా, బంగారు గనుల జాతీయకరణ మొదలగు చర్యలు "భారత పెట్టుబడిదారులలో అగ్రస్థానంలో వున్న గుత్తవర్గాలకు ఇష్టమయిన విషయం కావు స్వతంత్ర భారతంలో రక్షణగాఖలు, రవాణా ప్రజోపయోగ సంస్థలు వీటికి మాత్రమే ప్రభుత్వరంగాన్ని పరిమితంచేసి, యావత్తు పరిశ్రమలను ప్రైవేటురంగానికి వదలిపెట్టాలని వీరి కోరిక."

ప్రభుత్వరంగం అభివృద్ధి చెందినతీరు

భారతదేశం స్వాతంత్ర్యం పొందినప్పుడు రైల్వే, తంతిపాలా, విద్యుదుత్పత్తి ఆయుధ కర్మాగారాలు, మరికొన్ని సంస్థలకు మాత్రమే ప్రభుత్వ పెట్టుబడి పరిమితమైవుండి, ఆ తరువాత పదేళ్లవరకు ఈ పరిస్థితి మారలేదు ఎందుకంటే మొదటి మందవర్షప్రణాళిక పారిశ్రామికీకరణ విషయమే తలపెట్టలేదు మొత్తం ప్రణాళిక వ్యయంలో నాల్గు శాతం, అంటే 74 కోట్లు మాత్రమే పరిశ్రమలకు అనికోత్పత్తికి కేటాయించబడింది.

పారిశ్రామికీకరణకు నాంది

బలవన్నవ్యవస్థకుసైతమైన, స్వతంత్ర ఆర్థిక వ్యవస్థాపనకు నాంది ప్రస్తావన జరిగింది ద్వితీయ మందవర్ష ప్రణాళికలో. ఈ ప్రణాళికలో కీలక పరిశ్రమలకు, భారీ పరిశ్రమలకు ప్రధాన స్థానమివ్వడమే కాక, వాటిని ప్రభుత్వరంగంలో స్థాపించడానికి ప్రభుత్వం నిర్ణయించింది. ద్వితీయ ప్రణాళికను ప్రారంభించినపుడే ప్రభుత్వం తమ పారిశ్రామిక విధానాన్ని కొత్తగా నిర్వచించి, (1956 పారిశ్రామిక విధాన తీర్మానం) ప్రభుత్వ రంగానికి కేటాయి చిన పరిశ్రమలను నిర్దిష్టంగా పేర్కొన్నారు.

రెండవ ప్రణాళిక మొత్తం పెట్టుబడులలోను, ప్రభుత్వం రంగానికి కేటాయించిన పెట్టుబడులలోనూ ప్రభుత్వం అవలంబించిన సూతన దృక్పథం ప్రతిబింబించింది. మొత్తం పెట్టుబడులలో అంటే 6750 కోట్లలో ప్రభుత్వ రంగానికి 54.1 శాతం, అంటే 3650 కోట్లు కేటాయించారు. పరిశ్రమలకు జరిగిన ఉత్పత్తికి ప్రథమ ప్రణాళికలో 74 కోట్లు మాత్రమే (మొత్తం పెట్టుబడిలో 4 శాతం) కేటాయించగా, ద్వితీయప్రణాళికలో 900 కోట్లు (మొత్తం పెట్టుబడిలో 20 శాతం) కేటాయించారు. అన్నిటికన్న ముఖ్యమయిన విషయమేమంటే ప్రభుత్వ రంగంలోని పెట్టుబడులలో ఎక్కువభాగం భారీ, కీలక పరిశ్రమల స్థాపనకు (భారీ ఇంజనీరింగ్, భారీ విద్యుత్పరికరాల యంత్రాల ఉత్పత్తి, ఉక్కు, బొగ్గు, పెట్రోలియం పరికరుల ఉత్పత్తి వినియోగించడంవల్ల మొత్తం పారిశ్రామికోత్పత్తి సూచి 139 నుంచి 194 కు పెరిగింది ఉక్కు యంత్రాలు, రసాయనిక పదార్థాల సూచి వరుసగా 122 నుంచి 238కి, 192నుంచి 508 కు 179 నుంచి 248 కి పెరిగింది.

గుత్తపెట్టుబడిదారుల వ్యతిరేకత

బలవన్నవ్యవస్థకు ఐయటపడటానికై ప్రభుత్వం తీసుకొన్న ఈ చొరవా, ప్రయత్నాలూ నిరాటంకంగా సాగలేదని వీటిని విదేశ సామ్రాజ్యవాదులు, స్థానిక గుత్తపెట్టుబడిదారులూ వ్యతిరేకించారని గుర్తించడం అవసరం

పారిశ్రామిక విధాన తీర్మానం భారత గుత్తవర్గాల అగ్రహానికి గురి అయింది. ప్రణాళికలో పేర్కొనబడిన ఉక్కు ఉత్పత్తి లక్ష్యాన్ని తాత్కాలికంపెంచి వ్యతిరేకించింది ఉక్కును దేశంలోనే ఉత్పత్తి చేయటానికి మారు బయటినుండి దిగుమతి చేసుకోవడం లాభదాయకమని ప్రచారంచేయాలని ప్రయత్నించింది.

సామ్రాజ్యవాదులు ద్వితీయ ప్రణాళికలోని ప్రభుత్వరంగ పథకాలను విమర్శించటంలోనే ఆగలేదు, ఈ పథకం అమలు జరగకుండా అడ్డుకోవటానికి తీవ్ర ప్రయత్నాలు చేశారు ఈ పథకాలను అమలు జరపటానికి అవసరమయిన యంత్రాలను, సాంకేతిక పరిజ్ఞానాన్ని సంపాదించడం ఒక సమస్యగా తయారయింది 1957 లో "విదేశీ మారక ద్రవ్య సంక్షోభం" ఏర్పడడంతో ప్రణాళిక మధ్యంతర పునః పరిశీలన అవసరమయింది. ఈ క్లిష్టపరిస్థితిని అవకాశంగా తీసుకొని గుత్త పెట్టుబడిదారులు కొన్ని సౌకర్యాలు గుంజారు తుదకు సోవియట్ యూనియన్ తదితర సోవియట్ దేశాలు పెద్ద ఎత్తున సహాయం చేయటానికి ముందుకు వచ్చిన ఫలితంగా పాశ్చాత్య సామ్రాజ్యవాదులు వెనక్కుతగ్గి తమ వైఖరిని మార్చుకోవలసివచ్చింది, అనేక పథకాలు, ముఖ్యంగా రసాయనిక ఎరువులు భారీవిద్యుత్ పరికరాలు, భారీయంత్రాలు, సిమెంటు స్టీల్ ప్లాంట్, మొదలగు వాటిలో ఉత్పత్తిలక్ష్యాలు నెరవేరకపోయినా మొత్తం ప్రణాళికోత్పత్తి లక్ష్యాలలో 85-95 శాతం సాధించబడింది అన్నిటికన్న ముఖ్యంగా: ప్రభుత్వ రంగంలో మూడు పెద్ద ఉక్కు ఫ్యాక్టరీలు స్థాపితమయ్యాయి మొట్టమొదటిసారిగా ప్రభుత్వం స్వయంగా భారీ ఎరిగ్రహణను స్థాపించి నిర్వహించే కార్యక్రమం అమలుజరిపింది. ప్రభుత్వకంపెనీల పెట్టుబడి లెక్కలను బట్టి కూడ ప్రభుత్వ రంగ విస్తరణను మనం సులభంగా అంచనా వేయవచ్చు. 1962 63 సంవత్సరం లెక్కలను బట్టి కేంద్రప్రభుత్వానికి సంబంధించిన పారిశ్రామిక, వ్యాపారసంస్థల పెట్టుబడి 1170 కోట్లకు పెరిగింది తృతీయ ప్రణాళిక అంచనాకు ఇది 2200 కోట్లకు పెరుగుతుందని అంచనా

తృతీయ ప్రణాళిక

తృతీయ ప్రణాళికలో ప్రభుత్వరంగానికి మరింత ప్రాధాన్యత ఇచ్చారు ద్వితీయ ప్రణాళిక వ్యయంలో 20 శాతం పరిశ్రమలకు అని జోత్పత్తికి కేటాయించగా, తృతీయ ప్రణాళిక వ్యయంలో 25 శాతం కేటాయించారు ప్రణాళికలో 2455 కోట్లు పారిశ్రామికాభివృద్ధికి కేటాయించగా అందులో 1325 కోట్లు ప్రభుత్వరంగంలో పరిశ్రమలకు వ్యయంకాగలదని అంచనా.

దేశంలో 1960-61 లో మనసంపదకెదైన యంత్రపరిశ్రమల మొత్తం ఉత్పత్తిలో ప్రభుత్వపరిశ్రమల ఉత్పత్తి పది శాతానికన్న తక్కువే ఉంటుంది. ఇది 1980-81 నాటికి అంటే తృతీయ ప్రణాళిక ఆఖరు సంవత్సరానికి 25 శాతానికి పెరుగుతుందనీ ఇందులో ఎక్కువభాగం భారీ పరిశ్రమలు ఉత్పత్తి చేయగలవనీఅంచనా.

దేశ ఆర్థికాభివృద్ధికి అతి కీలకమైన ఈ ప్రణాళికను అమలు జరిపే దశలోనే పారిశ్రామికరంగంలో ప్రభుత్వ పైవేటు రంగాల పాత్రను గురించి తీవ్రమైన వాదోపవాదాలు, ప్రభుత్వ పరాసు మార్పులదానికి స్వదేశ, విదేశ గుత్త పెట్టుబడిదారులనుండి తీవ్రమైన ఒత్తిడి రావడం గమనార్హం.

అంతవరకు, భారీపరిశ్రమలు స్థాపించడానికి ఉత్సాహం కనపరచని భారత గుత్తపెట్టుబడిదారీ వర్గాలద్వారా ప్రభుత్వం రంగంలో భారీపరిశ్రమలు విజయవంతంగా నెలకొనడం గమనించి, దేశపారిశ్రామికీకరణలో తమకు ఎక్కువ బాటా కావాలని కోరనారంభించాయి. ఇందుకు తమ 'సహాయ సహకారాలు' లభించగలవని ఈ వర్గాలకు ప్రపంచ బ్యాంకు, బ్రిటిష్ అమెరికా గుత్తపెట్టుబడిదారులూవాటిని ప్రోత్సహించాయి కొన్ని పథకాల విషయంలో వ్యతిక్రమయిన ప్రణాళికాపై వల్యాలను ఆసరాగా తీసుకొని పారిశ్రామిక విధాన తీర్మానాన్ని కొంతవరకు మార్చింది అనేక కీలక పరిశ్రమలతో ప్రైవేటు పెట్టుబడిదార్లు ప్రవేశించడానికి అనుమతి సంపాదించారు. ప్రభుత్వరంగానికి కేటాయించబడిన రసాయనిక ఎరువులు, దుక్కు ఇనుము, మానె ఉత్పత్తి కుద్ది మొదలగు పరిశ్రమల్లో ప్రైవేటుదారులు ప్రవేశించగలిగారు.

ప్రైవేటురంగ వైఫల్యం

అయితే తృతీయ ప్రణాళికాకాలద్వంతరసమీక్షలో వెల్లడిఅయిన వాస్తవమేమిటి? ప్రైవేటు రంగానికి కేటాయించిన అనేకఖరీ పారిశ్రామిక పథకాలు ముందుకు సాగటంలేదు. విదేశ సామ్రాజ్యవాదులు మొదట వాగ్దానం చేసిన మేరకు "సహాయం" చేయనందువల్లనేమి, ఇతర పరిశ్రమలలోలాగ త్వరత్వరగా అధిక లాభాలు గుంజడానికి వీలులేదన్నే అసమానం వల్లనేమి స్వయంగాతగిన ఆర్థికస్తోమతులేనందువల్లనేమిభారత పెట్టుబడిదారులు, పరిశ్రమల స్థాపనకు తాముపొందిన లైసెన్సులను అసలే వినియోగించుకోకుండా వుండటమో, లేక ప్రణాళికలో నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలు అందుకోలేకపోవడమో జరిగింది. ఇలా రసాయనిక ఎరువులు, మిశ్రమ లోహాలు, దుక్కుఇనుము, అల్యూమినియం, యంత్ర పరికరాలు మొదలగు పరిశ్రమలలో ప్రైవేటు రంగం ఉత్పత్తి లక్ష్యాలు నెరవేరలేదు

అందువల్ల ప్రణాళికా సంఘమూ, అప్పుడు ఉక్కు మంత్రిగా వున్న శ్రీసుబ్రహ్మణ్యం జోక్యం కలిగించుకొని, ప్రైవేటు రంగానికి కేటాయి చిన కొన్ని పథకాలు ముఖ్యంగా ఎరువుల ఫ్యాక్టరీలు దుక్కు ఇనుము ఫ్యాక్టరీలు మొదలగువాటిని ప్రభుత్వమే నిర్వహించాలని నిర్ణయించవలసివచ్చింది.

కాబట్టి, రాజకీయ సాంఘిక దృష్టితోనే కాక, అనుభవరీత్యా చూచినప్పటికీ దేశాన్ని సత్వరం పారిశ్రామిక మయం చేయాలంటే ప్రభుత్వ రంగాన్ని విస్తరించడమే మార్గమని రుజువయింది. బొకారో దర్గకూడ ఇందుకు తార్కాణం.

ద్రవ్యోల్బణంవల్ల ధరల పెరుగుదలవల్ల నేదేర్పడిన సంక్షోభాన్ని అవకాశంగా తీసుకొని ప్రభుత్వరంగంలో భారీపరిశ్రమల స్థాపనను వాయిదా వేయాలనడానికిగుత్తాధిపతులు చేస్తున్న ప్రయత్నాలు, ఈ విషయమై ప్రధాని శాస్త్రి చేసిన ప్రకటనవల్ల వారు ప్రకటించిన హర్షామోదాలు ఏమి తెలియజేస్తున్నాయి?

ప్రభుత్వ రంగ విస్తరణవారికి సురరామూ ఇష్టంలేదు. వీడివాదులు చెప్పుతున్నట్లు, ప్రభుత్వ రంగం 'ప్రైవేటు గుత్తసంస్థల అభివృద్ధికి మార్గం సుగమం చేసేది"గావుంటే గుర్తుపెట్టుకు ఎందుకు ప్రభుత్వ రంగాన్ని ఇంతగట్టిగా వ్యతిరేకిస్తున్నారు?

ఈ సందర్భంలో ప్రణాళిక సంఘ వర్గాలు ప్రభుత్వ రంగ పాత్రను గురించి ఇటీవల వెలిబుచ్చుతున్న అభిప్రాయాలకు కూడా కొంత ప్రాముఖ్యతవుంది. ఆదాయాల్లో వ్యత్యాసాలు తగ్గించడానికి ప్రభుత్వ రంగాన్ని సాధనంగా వినియోగించే సమయం ఆసన్నమయిందనీ, దేశసంపదపై వ్యక్తి యాజమాన్యం తగ్గించేమేరకు ప్రభుత్వ యాజమాన్యం పెరుగుతూ వస్తుందో ఆ మేరకు ఆదాయాల్లో వ్యత్యాసాలు తగుతాయనీ, తద్వారా పెద్ద ఎత్తున జరిగే ఆర్థిక కార్యకలాపాలన్నీ ప్రభుత్వ రంగం లోనికి తీసుకొని రావాలనీవీరు అంటున్నారు

ప్రజలు చైతన్యాన్ని చూరవనూ ప్రదర్శిస్తే ఇటువంటి భావాలు ప్రభుత్వరంగ విస్తరణలో ఒక నూతనాధ్యాయానికి దారి తీయగలదు.

లోపాలు

ప్రభుత్వ రంగ నిర్వహణలోని అవకతవకలూ, అసమర్థతా, కార్మిక వ్యతిరేక వైఖరి గుత్త పెట్టుబడిదారుల ప్రతినిధులకు వాటి నిర్వహణలో భాగస్వామ్యం ఇవ్వటం, యల్ ఐ సి, మొదలగు సంస్థల పైవేటు పెట్టుబడిదారులకు సరిసరి విధాల ఉపయోగపడుతూ వుండటం మొదలగు అక్షేపణీయమైన అనేక అంశాలను అవశ్యం ఎదుర్కోవలసిన అవసరముంది.

ప్రభుత్వ రంగాన్ని సంపూర్ణంగా బలపరుస్తూనే, ప్రభుత్వ రంగంలోని వివిధ సంస్థల నుండి గుత్త పెట్టుబడిదారుల ప్రతినిధులను తొంగించి వాటి నిర్వహణలో కార్మికులచే ఎన్నికయిన ప్రతినిధులకు భాగస్వామ్యం ఇవ్వవలసిన అవసరాన్ని కమ్యూనిస్టుపార్టీ సూచాయిదా ప్రణాళిక నొక్కి చెప్పింది. ఇది కూడ కార్యక్రమంలోని ప్రధాన కర్తవ్యంగా పేర్కొన్నది.

ప్రభుత్వాధికారం ఏ వరాల చేతుల్లో వుందనేది మూల సమస్య దోపిడీ వర్గాలనుండి రాజకీయాధికారం హస్తగతం చేసుకొన్నప్పుడే కార్మికవర్గం, తదితర పీడితవర్గాలతో కలిసి సోషలిస్టు సమాజ స్థాపనకు పూనుకోగలరనేది వివాదగ్రస్తమయిన విషయం కాదు.

పోతే పై సమస్యలకు లోబడి, ప్రభుత్వ రంగం విస్పందేహంగా అభివృద్ధికర పాత్ర నిర్వహిస్తున్నదనీ, దాని పాత్రను తక్కువ అంచనావేయటం తప్పనీ చెప్పడమే వస్తుతాంగం.

పాక్ అధ్యక్షపోటీ:

ఫాతిమా జిన్నా పోటీచేస్తున్నందుకు పాలకవర్గం కంగారు

కరాచీ సెప్టెంబరు 20

పాక్ అధ్యక్ష పదవికి కోసం వచ్చే సంవత్సరం మార్చిలో జరుగనున్న ఎన్నికల రంగంలోకి మిస్ ఫాతిమా జిన్నా రావడంతో, పాలకవర్గానికి జంగారెత్తుతూవుంది మిస్ ఫాతిమా పాకిస్తాన్ సంస్థాపకుడు మహ్మదాలీ జిన్నా సోదరి

అయూబ్‌ఖాన్‌తో సహా, పాలకపార్టీ నాయకులంతా మిస్ జిన్నాను వృద్ధాప్యంలో (70 సంవత్సరాలు) యీ పోటీకి దింపడంద్వారా ప్రతిపక్షాలు ఆడబిడ్డ పెద్దఅవతారం చేయాలని విమర్శిస్తున్నారు.

వీరి ప్రచారకులు కొందరు, ఒక మహిళ రాజ్యాధిపతి కావడం ఇస్లాం చరిత్రకు, మత సాంప్రదాయకులకు విరుద్ధమంటూ వ్యాఖ్యానాలు ప్రారంభించారు. దీనినిబట్టే ఈమె అభ్యర్థిత్వంపాలకవర్గానికి కత బేజారుగా వుందో వూహించవచ్చు.

కన్వెన్షన్ ముస్లింలీగ్ (ముస్లిం లీగ్‌లో వీరికి యేర్పడిన అనంతరం పాలకవార్టీగా వున్న వర్గం) నాయకుడు చౌధరీ ఖలీకుజ్జమాన్ యిలా వ్యాఖ్యానించాడు.

ఈమె అభ్యర్థిత్వం ఇస్లాంసూత్రాలకూ సాంప్రదాయాలకూ విరుద్ధం ముస్లిం రాజ్యాంగానికి మహిళ అధిపత్య వహించడానికి వీలులేదు. పంజాబీవీరుడు సజాన్ యోధులు సిగ్గుతో తమ తలలు వంచుకోవలసిన సమయం వచ్చింది. ప్రతిపక్షాలు సన్నిహక్షుద్రలో ఆమె చిక్కింది."

రాజా హసన్

రాష్ట్రపతికి మాస్కోలో ఘనమైన వీడ్కోలు

ప్రధాని క్రుశ్చేవ్, అధ్యక్షులు మికోయాన్ తదితర పెద్దలు విమానాశ్రయానికి రాక

మాస్కో, సెప్టెంబరు 19

సోవియట్ ప్రధాని క్రుశ్చేవ్, అధ్యక్షుడు మికోయాన్ తదితర సోవియట్ ఉన్నతోద్యోగులు నేడిక్కడ షుకోవ్ విమానాశ్రయంలో రాష్ట్రపతి రాధాకృష్ణకు వీడ్కోలిచ్చారు. ఈ సందర్భంలో క్రుశ్చేవ్ శ్రీ రాధాకృష్ణను కౌగలించుకొని రష్యన్ సంప్రదాయప్రకారం చెంపలు ముద్దుపెట్టుకుని "మీ ప్రజలకూ, ప్రధానమంత్రిగారికీ మా అభినందనలను తెలియజేయండి" అని చెప్పారు.

ఎయిర్ ఇండియావారి విమానం విచ్చేసిన వరకూ రాధాకృష్ణను ఆలింగనం చేసుకొని క్రుశ్చేవ్ నడచి వెళ్ళి సాగనంపారు

శ్రీ రాధాకృష్ణ క్రుశ్చేవ్‌వద్ద వీడ్కోలు తీసుకొంటూ అభివందనలు తెలియ జేశారు.

శ్రీ రాధాకృష్ణ విమానంలో ఎక్కుతూ వుండగా విమానాశ్రయంలో చేరిన తండలాది సోవియట్ ప్రజానీకం "హిందీ రూసీ భాయీ, భాయీ! శాంతి స్నేహాలు వర్ధిల్లాలి" అంటూ నినాదాలు యిచ్చారు.

మికోయాన్ ప్రసంగం

సోవియట్ అధ్యక్షులు మికోయాన్ రాష్ట్రపతి శ్రీ రాధాకృష్ణకు వీడ్కోలిస్తూ విమానాశ్రయంలో ప్రసంగించారు. ఉభయ దేశాలమధ్య మైత్రి బలపడడానికి భారత రాష్ట్రపతి సోవియట్ పర్యటన తోడ్పడగలదని చెప్పుతూ, పరస్పర సహకారం, మైత్రికి భారత సోవియట్ దేశాలమధ్య ఉన్న సంబంధాలు కార్యాణం" అని అన్నాడు.

మికోయాన్ తన ప్రసంగం రాధాకృష్ణను "మన మహామిత్రుడు" అని పేర్కొన్నారు.

"జవహర్‌లాల్ నెహ్రూ, క్రుశ్చేవ్ లు మైత్రి అనే విత్తనాలు విస్తారంగా నాటిన క్షేత్రంలో మనమున్నాము. ఈ మొక్కలను జాగ్రత్తగా కాపాడుకోవాలి, మన ఉభయదేశాల ప్రజలకు అత్యంత లాభదాయకమయిన ఫలితాన్ని నిస్సందేహంగా చేకూర్చగలవ"ని మికోయాన్ అన్నారు. సోవియట్ ప్రజలు రాధాకృష్ణను మాస్కోపొదునిగానే పరిగణిస్తున్నారనీ, ఆయన ఎప్పుడు వచ్చినా సుస్వాగతమనీ అన్నారు

"సోవియట్ ప్రజల కుతూహలను భారత ప్రజలకు, ప్రభుత్వానికీ, ప్రధానికీ అందజేయండని చెప్పి 'శుభయాత్ర-నమస్తే' అని మికోయాన్ తన ప్రసంగం ముగించినప్పుడు అందరికన్నా ముందు క్రుశ్చేవ్ కరతాళ ధ్వనులు చేశారు.

వీడ్కోలు ప్రసంగానికి శ్రీ రాధాకృష్ణజవాబిస్తూ సోవియట్ యూనియన్‌లో తమపర్యటన అసక్తి దాయకంగానూ, సంతోషకరంగానూ వుందన్నారు. తాము ఎంతో నేర్చుకున్నామని కూడా అన్నారు.

సోవియట్ నాయకులకూ, తనకూ మధ్య నిర్మొహమాటంగా జరిగిన మైత్రీసంభాషణల ప్రాధాన్యాన్ని గురించి వ్రస్తావించారు.

ప్రజలకోసం, సత్వరంకూడా శాంతిసుఖాలతో సమృద్ధమయిన జీవితాన్ని కల్పించడం కోసం "దేశాలు ఉన్నాయి. అందువల్ల శాంతిని పటిష్టం చేయడానికి, పరస్పరం దోచుకోవడానికి మనం కృషిచేయాలి" అని అన్నారు.

లండన్‌లో రాష్ట్రపతి

లండన్, సెప్టెంబరు 11

భారత రాష్ట్రపతి రాధాకృష్ణ 9రోజులపాటు సోవియట్ యూనియన్‌లో పర్యటించిన అనంతరం నేటి సాయంత్రం మాస్కోనుండి లండన్ చేరుకున్నారు.

శ్రీ రాధాకృష్ణ ఆదివారమంతా ఇక్కడ గడిపి సోమవారం నాడు బయలుదేరి బర్మింగ్‌హామ్‌లో అధికార పర్యటనకు వెళతారు.

పాకిస్తాన్‌కు సోకర్నో రాక

అయూబ్‌తో చర్చలు

కరాచీ, సెప్టెంబరు 19

పాక్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్‌తో ఒకరోజు చర్చలు జరపడానికి ఇండోనీషియా అధ్యక్షుడు సోకర్నో నేడిక్కడికి ఖాట్మాండ్ రాజధాని బాంకాక్ నుండి వచ్చారు సోకర్నో ఆరోగ్యం నిమిత్తం విశ్రాంతి తీసుకొంటూ ఇక్కడ దిగినారు.

కరాచీ విమానాశ్రయంలో కొద్దిసేపు ఆగిన తరువాత పాక్ విదేశాంగమంత్రి భుట్టోతో సమేతంగా సోకర్నో రావల్పిండికి బయలుదేరి వెళ్ళారు. అగ్నేయాసియాలో ఇటీవల పరిణామాలను గురించి మలేషియా - ఇండోనీషియా సంబంధాలు, వచ్చేమాసంలో టోక్యోలో జరగనున్న ఆసియా దేశాలమహాసభ, ద్వితీయ ఆఫ్రో-ఆసియా రాజ్యాల మహాసభ మున్నగు అంశాలపై అయూబ్ - సుకర్నోలు సంభాషణలు జరపవచ్చునని తెలుస్తున్నది.

పత్రికాగోష్ఠి

సోకర్నో కరాచీ విమానాశ్రయంలో పాత్రికేయులతో ముచ్చటిస్తూ అంతర్జాతీయ సహకారాన్ని, ప్రపంచ శాంతిని పెంపొందించేందుకుగాను నూతనంగా స్వాతంత్ర్యం పొందిన దేశాల మహాసభను జరపడానికి తాను యోచిస్తున్నట్లు చెప్పారు. ఈ మహాసభ 1965 లో గానీ 66 లో గానీ జరుగుతుందని చెప్పారు.

వలసవిధానం ఉన్నంతవరకూ ప్రపంచంలో అభ్యుదయం ఉండదనికూడా ఆయన అన్నారు

కైరోలో జరగబోయే ఆఫ్రో దేశాల మహాసభ, ద్వితీయ ఆఫ్రికా, ఆసియా దేశాల మహాసభల గురించి పత్రికల వారు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెబుతూ ప్రపంచ శాంతి, ప్రపంచ ప్రజల మధ్య సద్భావనా సహకారం అనే ఉమ్మడి లక్ష్యాలను ఈ దేశాలన్నీ కలిగి వున్నాయని చెప్పారు.

ఈ ప్రాంతంలో సామ్రాజ్యవాదమూ, వలసవిధానమూ కల్పించిన సమస్యల పరిష్కారం కోసం ఆఫ్రో దేశాల మహాసభ కృషిచేస్తుందని అన్నారు.

అయూబ్‌ఖాన్‌తో తన సంభాషణలగురించి అడిగిన దానికి సమాధానం చెబుతూ తాము ప్రపంచ పరిస్థితిని గురించి సాధారణ సమీక్ష జరుపుతామనీ, ఆసియా, ఆఫ్రికా ప్రజానీకం మధ్య ఉన్న వివాదాలకు, స్థానిక సమస్యలకు పరిష్కార మార్గం కనుగొనడానికికూడా కృషిచేస్తామని చెప్పారు.

అయూబ్‌తో జరిపే సంభాషణలలో అనేక విషయాలు తర్కకు వస్తాయనీ, అందులో కాశ్మీర్ కూడా ఒకటిగా వుండగలదని అన్నారు.

పూంఛ్ జలవిద్యుత్ కేంద్రం వద్ద బాంబు ప్రేలుడు

జమ్మూ, సెప్టెంబరు 18

పూంఛ్ జలవిద్యుత్ కేంద్రం వద్ద బాంబు ప్రేలిన ఫలితంగా కేంద్రానికి చెందిన నీటిగొట్టం దెబ్బతిన్నది ఈ బాంబును పాకిస్తాన్ విధ్వంసకులు ప్రేల్చినట్లు నిశ్చయపడుతోంది అని తెలుస్తున్నది

ఇంతవరకు ఎవరినీ అరెస్టు చేయటం జరగలేదు దెబ్బతిన్నగొట్టాన్ని వెంటనే రిపేరు చేయటం జరిగినందువల్ల కార్యకలాపాలు నిర్విఘ్నంగా సాగుతున్నాయి.

శ్రీ జొన్నలగడ్డ రామలింగయ్యపై పోలీసు దౌర్జన్యం

బాధ్యులైనవారిని శిక్షించాలని ప్రతిపక్షనాయకుని డిమాండ్

హైదరాబాద్, సెప్టెంబరు 19

సంయుక్త సోషలిస్టుపార్టీ నాయకుడు శ్రీ జొన్నలగడ్డ రామలింగయ్యను గుంటూరు సబ్‌జైలులో దారుణంగా కొట్టిన పోలీసుల దారుణ చర్యను ఖండిస్తూ ప్రతిపక్ష నాయకులు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు నేడిక్కడ ఒక ప్రకటన చేశారు ఈ అమానుష చర్యకు బాధ్యులైన పోలీసు అధికార్లపై బహిరంగ విచారణ జరిపి, చర్య తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు

ఆ ప్రకటనలో ఇలా వుంది:

"సీతానగరం పి. డబ్ల్యు డి కార్మికుల సమ్మె సందర్భంలో అరెస్టు చేయబడిన సంయుక్త సోషలిస్టుపార్టీ నాయకులు శ్రీ జొన్నలగడ్డ రామలింగయ్యను గుంటూరు సబ్‌జైలులో పోలీసులు విపరీతంగా కొట్టడం దిగ్భ్రమ కలిగిస్తూ వుంది. ఈ ఘటన భారత దేశంలో పార్లమెంటరీ వ్యవస్థ పరిపాలనా కాలాన్ని తలంచుకు తెస్తూవుంది. స్థానిక పోలీసు అధికారులు అత్యంతకఠినమైన దౌర్జన్య వర్తనతో ప్రవర్తించారనేది స్పష్టం. పోలీసు అధికార్లు తమ కౌర్తవ్య చర్యలను ప్రతి ఒక్కటీ అందించారు. ఈ అమానుష ప్రవర్తనకు బాధ్యులైన పోలీసు అధికార్లపై సత్వరమే ప్రజల సమక్షంలో బహిరంగ విచారణ జరిపి చర్య తీసుకోవాలని ప్రతిపక్షం తరపున నేను డిమాండ్ చేస్తూ వున్నాను."

సంయుక్తప్రకటన

(1 వ పేజీ తరువాయి)

నిర్ణయాన్ని ఇప్పటికీ ఇంకా అమలు పరచని దేశాలు వెంటనే అమలు పరచ వలసిందిగా ఉభయ దేశాలు విజ్ఞప్తి చేశాయి.

"ఉభయ దేశాలమధ్య స్నేహ సంబంధాలు క్రమంగా వృద్ధిపొందుతున్నాయి ఆర్థిక - సాంస్కృతిక - సాంకేతిక - విజ్ఞాన శాస్త్ర విషయాలలో ఇండియా - సోవియట్ యూనియనులమధ్య అనేకానేక సంబంధాలు బలపడి రెండుదేశాల ప్రజలకూ ఎంతోలాభం కలిగింది. శాంతి దృఢపడడానికి అవకాశం ఏర్పడింది ఇది ఉభయపక్షాలకూ ఎంతో సంతోషకరం అయింది. ఉభయ దేశాలమధ్యా ఆర్థిక, సాంకేతిక సహకారం ప్రారంభమయి 1955 నాటికి దశాబ్దం అవుతుంది "-

నవభారత నిర్మాణంలో భారత ఆర్థిక వ్యవస్థ అభివృద్ధిలో సోవియట్ యూనియన్ ఇచ్చిన మహత్తర సహాయానికి ఎంతో ప్రాముఖ్యం వున్నదని రాష్ట్రపతి చెప్పారు.

భారత సోవియట్ సహకారాన్నింకా కొనసాగించడానికీ, వృద్ధిపరచడానికీ దృఢనిశ్చయాన్ని కనబరుస్తూ సోవియట్ ప్రభుత్వం బొకారో ఉక్కు కర్మాగార నిర్మాణానికి సహాయపడడానికి సంసిద్ధతను ప్రకటించింది.

అంతర్జాతీయ సహకారాన్ని వృద్ధిపరచడంలో భారత ఎంతో పాత్ర వహించవలసి వున్నదని ఉభయ పక్షాలూ అంగీకరించాయి. అన్ని దేశాలూ ముఖ్యంగా ఆసియా-ఆఫ్రికా రాజ్యాలన్నీ బరాసపడ్డ లక్ష్యాలన్నింటా పూర్తిగా పాల్గొంటూ దానినొకా బలపరిచే టట్లు చేయడానికి ఉభయదేశాలూ తమ దృఢదీక్షను ప్రకటించాయి.

వలసవిధానాన్నీ సామ్రాజ్యవాదాన్నీ నిర్మూలించవలసిన అవశ్యకతనూ, అన్ని తరహాల వలస విధానాలనుంచీ సామ్రాజ్యవాదంనుంచీ ఎముక్తి చెందేటందుకు అందరు ప్రజలూ, అన్ని దేశాలూ ఏరాయి పెత్తనంనుంచి బయటపడి స్వాతంత్ర్యం పొందవలసిన అవశ్యకతనూ గుర్తిస్తూ ఐక్యరాజ్యసమితి, ఇతర అంతర్జాతీయ సంస్థలూ తీసుకొన్న నిర్ణయాల యెడ విశ్వాసాన్ని ఉభయ పక్షాలూ ధృవీకరించాయి. ప్రపంచం అన్నిదిశలా, ముఖ్యంగా ఆసియా, ఆఫ్రికా దేశాలలో స్వాతంత్ర్యంకోసం సాగిస్తున్న న్యాయమైన పోరాటాలకు ఉభయ పక్షాలూ పూర్తి సహకారాన్ని ప్రకటించాయి విదేశీయుల ఆధీనంలో వున్న దేశాల ప్రజలందరికీ వెంటనే స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను పురయ దేశాలూ డిమాండ్ చేశాయి.

కాంగో అంతరంగిక వ్యవహారాలలో విదేశీ ప్రభుత్వాల జోక్యం పుడరాదని ఇరుపక్షాలూ ఒప్పుకొన్నాయి.

తమ స్వాతంత్ర్యాన్నీ తమదేశ స్వతంత్రతనూ కాపాడుకొనేటందుకు కూబా ప్రజలు సాగిస్తున్న పోరాటానికి పూర్తి సహాయం ఇవ్వడానికి సోవియట్ దృఢ నిశ్చయం ప్రకటించింది.

భారత ప్రజల శాంతి బాంధవనూ, ఆధునిక కాలపు రాజకీయవేత్తలలో అగ్రగణ్యుడైన కీర్తిశేషుడు ప్రధాని నెహ్రూ ఎంతో పట్టుదలతో శ్రద్ధతో నడిపిన తటస్థ విధానాన్ని సోవియట్ ప్రభుత్వం ఎంతో మెచ్చుకొంది.

అణ్వస్త్రపరీక్షల పాక్షిక నిషేధ వొప్పందం మీద ప్రధాన రాజ్యాలు మూడూ తర్వాత సంతకం పెట్టినది భారత దేశమేనన్న విషయాన్ని సోవియట్ ప్రభుత్వం ఎంతో సమర్థాహంతో మెచ్చుకొంది. శ్రీ జవహర్‌లాల్ ప్రభుత్వం మాదిరిగనే నూతన ప్రభుత్వం కూడా తటస్థ విధానాన్నీ, సోవియటూ తదితర శాంతికాముక రాజ్యాలతో స్నేహవిధానాన్నీ అనుసరిస్తున్నందుకు సోవియట్ ప్రభుత్వం ఆనందం తెలుపుతూంది.

దొంగ యూనివర్సిటీ సర్టిఫికేట్లు

ఢిల్లీలో రహస్య సంస్థ జారీచేస్తున్నట్లు వెల్లడి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 18

గత 7 సంవత్సరాలుగా దొంగ డిగ్రీ పత్రాలను ఇస్తున్న సంస్థను ఢిల్లీలో పోలీసులు పట్టుకున్నారు. ఈ సంస్థ ప్రధాన కార్యాలయం ఢిల్లీలోవుంది. ఈ సంస్థ కాలు ఉత్తరప్రదేశ్ రాజస్థాన్ పంజాబ్ రాష్ట్రాల లోని పెక్కు నగరాలలో ఉన్నాయని తెలుస్తోంది.

రాజధానిలో సాయంత్రపు కళాశాలను ఈ సంస్థ నిర్వహిస్తుంది విద్యార్థుల నుండి ఎక్కువ మొత్తాల్లో ధనాన్ని వసూలుచేసి గ్రామీణులంగా దేశంలోని వివిధ విశ్వవిద్యాలయాల డిగ్రీ సర్టిఫికెట్లను సరఫరా చేస్తుంది ఇలాంటి దొంగ సర్టిఫికెట్లు దాదాపు 60 వేల ఇవ్వబడ్డట్లు అంచనా వేయబడింది

దొంగ సర్టిఫికెట్లని అనుమానింపబడిన వారిపై పూర్తి విచారణలు జరుపవలసినదిగా దేశంలోని అన్ని విశ్వవిద్యాలయాలకు హెచ్చరిక చేయబడింది.

గుల్బార్గా జిల్లాలో కరువు పరిస్థితి

గుల్బార్గా, సెప్టెంబరు 18

గుల్బార్గా జిల్లాలో ఆహార ధాన్యాల కొరత వలన కరువు పరిస్థితి ఏర్పడింది పార్లమెంటు సభ్యుడు శ్రీ మహాదేవప్ప రాంపూరి వెల్లడించారు.

సామాన్య మానవుడికొను గోలుళ క్రితి మించి జొన్నల ధర పెరిగిపోయిందని, జొన్నలధర క్వింటాల్ ఒక్కింటికి రు 100/- వరకు ఉందని ఆయన చెప్పారు. ఈ విధంగా జొన్నలధర మండి పోవటంతో కూలి నాలీ చేసుకునే వాళ్ళు పొట్టచేతపట్టుకొని స్వంత గృహాలను వదలి ఇతర ప్రాంతాలకు వలస పోతున్నారని ఆయన చెప్పారు.

శ్రీయుతులు రాంపూరి జగన్నాథరావు వందిరికి యం ఏ. లు ఇద్దరూ గత బుధవారం గుల్బార్గానుండి ఢిల్లీకి బయలుదేరారు.

శ్రీయుతులు చలసాని వెంకటరత్నం, రజాక్‌లకు విజయవాడలో స్వాగతం

విజయవాడ, సెప్టెంబరు 19

శ్రీయుతులు చలసాని వెంకటరత్నం, అబ్దుల్ రజాక్‌గార్లకు నేటిరాత్రి 8½ గంటలకు విజయవాడ బస్సుస్టాండులో వేయిమంది ప్రజానీకం ఘనస్వాగతమిచ్చారు. స్వాగతమిచ్చిన వారిలో

రాష్ట్ర కమ్యూనిస్టునాయకులు శ్రీ కాట్రగడ్డ రాఘవోపాలరావు, పట్టణ కమ్యూనిస్టు నాయకులు శ్రీయుతులు టి. వెంకటేశ్వరరావు వెల్లపు శ్రీరాములు, వెల్లకి సుబ్బారావు యార్లగడ్డ సుబ్బారావు, సుభమంచి రంగారావు, లంకా గోవిందరాజులు మున్నగు వారు ఉన్నారు

"స్వాగత మిచ్చిన ప్రజానీకం శ్రీ చలసాని వెంకటరత్నం జిందాబాద్, శ్రీ రజాక్ జిందాబాద్, స్వార్థపరులు ఇంద్రజాల నశించాలి ప్రభుత్వ అక్రమ దర్యాలు నశించాలి' అని నినాదాలు ఇస్తూ ఊరేగింపు జరిపారు.

ఊరేగింపు గవర్నరుపేట, కృష్ణలంక మీదుగా భ్రమరాంబ పురం వెళ్ళగానే, గృహదహనాలకు కుట్ర జరిగిందన్న అమీనాబీ ఇంటి సమీపంలోనే 3 వందలమంది స్త్రీలు, పురుషులు జేజేధ్వానాలు చేస్తూ శ్రీయుతులు వెంకటరత్నం, రజాక్ గార్లకు పూలమాలలు వేసి స్వాగతం చెప్పారు.

ఊరేగింపు శ్రీ వెంకటరత్నం ఇంటివద్దకు వెళ్ళగానే పట్టణ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ టి. వెంకటేశ్వరరావు ప్రసంగిస్తూ ఆక్రమంగా బనాయించిన కేసునుండి శ్రీయుతులు వెంకటరత్నం, రజాక్‌గార్లు విడుదలై వచ్చినందుకు హర్షాన్ని వెలిబుచ్చుతూ ప్రజానీకం సమైక్యంగా స్వార్థపరుల కుట్రలను తమ్మచేయాలని ఉద్బోధించాడు.

కృష్ణలంక కేసులో జడ్జి తీర్పు

మరికొన్ని వివరాలు

బందరు, సెప్టెంబరు 19

ఈ రెండు కేసుల తీర్పు 109 పేజీలుంది గృహదాహనాలకుట్ర చేరారన్న ఆరోపణ రుజువుకాలేదని గృహదహనం జరిపారన్న ఆరోపణ మాత్రం రుజువుఅయిందని తీర్పులో తెలియజేశారు. కాని అమీనాబీ సాక్ష్యం నమ్మదగిందిగాలేదు. అమీనాబీకి వెంకటరత్నం రజాక్. సుబ్బారావులకు గల పరిచయం వారు తన ఎదుటే అత ముఖ్యమైన విషయం మాట్లాడుకునేటంతగా ఉన్నట్లు అమీనాబీ చెప్పిన సాక్ష్యాన్ని బట్టి రుజువు కావడంలేదు, ఇళ్ళకు నిప్పు పెడతానని సీతారాముడు చెప్పినట్లు ఈయబడిన సాక్ష్యం కూడా నమ్మదగినదిగాలేదు ఎందుకంటే అ విధంగా చెప్పడం పూర్తిగా అసందర్భం.

ప్రదేశీకృతన్ ఆరోపణలను రూపొందిన దంలో కాంగ్రెసు నాయకుల పాత్ర ఉందన్న ముద్దాయిల తరపున చేయబడిన వాదనను జడ్జి అంగీకరించలేదు ముఖ్యమంత్రి యిరుదులు సంఘటనలు జరిగిన ప్రాంతాలకు పోయి చూసిన విషయాన్ని ప్రస్తావించుకూ, ఉన్నత స్థానాలలో ఉన్నవారు వచ్చి చూడారంటే అందుకు పరిస్థితుల తీవ్రతే కారణమనీ అంతే కాని కొంత మందిని కేసులో ఇరికించుదామనే ఉద్దేశ్యంతోకాదనీ అన్నారు.

అమీనాబీ కూడా నేరానికి మద్దతుదారుగనుక ఆమె సాక్ష్యం అసందర్భమని ముద్దాయిల తరపున చేయబడిన వాదనను జడ్జి అంగీకరించలేదు ముఖ్యమంత్రి యిరుదులు సంఘటనలు జరిగిన ప్రాంతాలకు పోయి చూసిన విషయాన్ని ప్రస్తావించుకూ, ఉన్నత స్థానాలలో ఉన్నవారు వచ్చి చూడారంటే అందుకు పరిస్థితుల తీవ్రతే కారణమనీ అంతే కాని కొంత మందిని కేసులో ఇరికించుదామనే ఉద్దేశ్యంతోకాదనీ అన్నారు.

అమీనాబీ కూడా నేరానికి మద్దతుదారుగనుక ఆమె సాక్ష్యం అసందర్భమని ముద్దాయిల తరపున చేయబడిన వాదనను జడ్జి అంగీకరించలేదు ముఖ్యమంత్రి యిరుదులు సంఘటనలు జరిగిన ప్రాంతాలకు పోయి చూసిన విషయాన్ని ప్రస్తావించుకూ, ఉన్నత స్థానాలలో ఉన్నవారు వచ్చి చూడారంటే అందుకు పరిస్థితుల తీవ్రతే కారణమనీ అంతే కాని కొంత మందిని కేసులో ఇరికించుదామనే ఉద్దేశ్యంతోకాదనీ అన్నారు.

కేరళ తిరుగుబాటు కాంగ్రెస్ వాదుల సమావేశం

ఎర్నాకులం, సెప్టెంబరు 19

కాంగ్రెస్ మంత్రివర్గంపై అవిశ్వాస తీర్మానాన్ని బలపరచిన కేరళ తిరుగుబాటు కాంగ్రెస్ వాదులను బలపరచే కాంగ్రెస్ కార్యకర్తల సదస్సు నేడిక్కడ జరిగింది.

మంత్రివరంపై అవిశ్వాస తీర్మానాన్ని బలపరచడం పరిస్థితులనేనని వీరు తీర్మానించారు. ఎన్నికల దృష్ట్యా తమ నిత్య కార్యకలాపాలను నిర్వర్తించడానికి ఒక అడ్‌హాక్ కమిటీని ఎన్నుకున్నారు. కేరళ కాంగ్రెస్‌లో వచ్చినచీలిక నివారణ అసాధ్యమైనదికాదనీ, శ్రీ కామరాజ్, శ్రీ ఢేబర్ తదితరులు ఇక్కడకు వచ్చి ప్రజలు ఏమనుకుంటున్నారో తెలుసుకొని ఇక్కడ పరిస్థితులు గురించి సరియైన అవగాహనకు రావచ్చునని వీరు తెలియజేశారు.

కాంగ్రెస్ మంత్రివరంపై అవిశ్వాస తీర్మానాన్ని బలపరచడం రాష్ట్రంలో కాంగ్రెస్ క్షేమంకోసమేనని వీరుస్పష్టంచేశారు

ఉత్తర వియత్నామ్‌పై కయ్యానికి మరొక అమెరికా ఆరోపణ

అసత్యమని ఉత్తర వియత్నామ్ ఖండన

వాషింగ్టన్, సెప్టెంబర్ 19

వియత్నాం సమీపంలో టోంకిన్ సముద్ర ప్రాంతంలో వున్న తమ ఓడలపై రాత్రిపూట యేదో ఒక "సంఘటన" జరిగిందని, అమెరికా రక్షణశాఖ నిన్న ఇక్కడ ఒక ప్రకటనచేసింది

ప్రత్యక్షంగా తమ ఓడలపై దాడి జరిగిందని చెప్పకుండా, ఆ ప్రాంతంలో గస్తీ తిరుగుతున్న తమ ఓడలపై యీ 'ఉదంతం' జరిగిందనిమాత్రమే ఆ ప్రకటనలో చెప్పారు

టోంకిన్ అంతర్జాతీయ జలాల్లో వుండగా మా నౌకలపై యీ ఉదంతం" జరిగినట్లు చెబుతున్నారా వార్తలు వచ్చాయి అయితే, మా నౌకలకుగాని, మా నావికులకు గాని నష్టం జరిగినట్లు సమాచారం లేదు. ఈ ఉదంతంపై దర్యాప్తు జరిపిస్తున్నాం." అంటూ రక్షణమంత్రి రాబర్ట్ మాక్‌నమారా ప్రకటించాడు.

ఉత్తర వియత్నాంకు చెందిన 4 టార్పిడో బోట్లు అమెరికానౌకలపై దాడి చేశాయంటూ, నేవనల్ బ్రాడ్‌కాస్టింగ్ రేడియో సంస్థ ప్రసారం చేసింది.

ఇందుకు సంబంధించిన సమాచారం యీవరకు అధ్యక్షునికి ఎప్పటికప్పుడు అందజేయబడుతూ వుందని, అధ్యక్షభవనం అధికారి ఒకరు ప్రకటించారు.

ఉత్తర వియత్నాం ఖండన

టోంకిన్ ప్రాంతంలో తమ గస్తీ నౌకలు అమెరికా యుద్ధ నౌకలపై దాడి చేశాయంటూ అమెరికాలో ప్రచారమవుతున్నవార్త సర్వాసిద్ధమని ఉత్తర వియత్నాం విదేశాంగశాఖ నిన్న రాత్రి ఒక ప్రకటన చేసిందని హానోయ్‌వార్త.

ఉత్తర వియత్నాంపై మరోసారి దాడి జరిపేందుకే అమెరికా యీ సాకును కల్పించిందనీ, ప్రపంచ రాజ్యాలన్నీ అమెరికా తలపెట్టిన ఈ దుష్ట సన్నాహాన్ని అందించాలనీ విజ్ఞప్తి చేసింది.

తనిఖీసంఘం సమావేశమవ్వాలని డిమాండ్

వియత్నాంలోని జరాస అంతర్జాతీయ తనిఖీ సంఘం వెంటనే సమావేశమవ్వాలని ఉత్తర వియత్నాం నేడు ఇక్కడ డిమాండ్ చేసింది.

టోంకిన్ సముద్రంలో అమెరికా యుద్ధ నౌకలపై గతరాత్రి దాడి జరిపినట్లు అమెరికా చేస్తున్న ఆరోపణలు వచ్చిఅబద్ధమని ఉత్తర వియత్నాం సైనిక సచివాలయాధికారి కర్నల్ హువాన్‌లా అందించాడు.

అమెరికా కవ్వింపు చర్యలకు పూనుకుంటున్నందుకు ఆయన తీవ్రంగా ఖండించాడు. అమెరికా కొత్త సైనిక దుస్సాహసాలకు పూనుకునే ప్రమాదం దృష్ట్యా తగు చర్యలు గైకొనేందుకు తనిఖీ సంఘం వెంటనే సమావేశమవ్వాలని ఆయన డిమాండ్ చేశాడు.

అమెరికా వారి ఈ పరికొత్త యుద్ధ సన్నాహాలను విరోధించేందుకై సమర్థవంతమైన చర్యలను సకాలంలో తీసుకోవలసిందిగా 1954 జెనీవా మహాసభ సభ్యులకు, సహాధ్యక్షులకు ఉత్తర వియత్నాం విదేశాంగ మంత్రి యాపిటు నేడు విజ్ఞప్తి చేశారు.

జాన్‌సన్ ఉత్తరువు

టోంకిన్ సందిలో ఏమి సంభవించినా తగు చర్యలు తీసుకునేందుకు సంసిద్ధంగా ఉండవలసిందిగా అమెరికా నావికా దళానికి అధ్యక్షుడు జాన్‌సన్ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలుస్తుంది.

అమెరికా డిస్ట్రాయర్ల కాల్పులు

"మామూలు గస్తీ' తిరుగుతున్న తమ యుద్ధ నౌకలపై దెబ్బతీసే "ఉదేశంతో' గుర్తు తెలియని కొన్ని నావలు వచ్చాయనీ, ఆ నాలుగు నావలపై రెండు అమెరికా డిస్ట్రాయర్లు హెచ్చరిస్తూ కాల్పులు జరిపాయనీ అమెరికా రక్షణ కార్యదర్శి మెక్‌నమారా నేడొక ప్రకటన చేశారు. ఈ కాల్పులు జరిపిన తరువాత ఆ నావలు అదృశ్యమైనట్లు ఆయన చెప్పారు.

తీర ప్రాంతానికి 42 మైళ్ళ దూరంలో రెండు అమెరికా డిస్ట్రాయర్లు గస్తీ చర్యలు సాగిస్తుండగా ఈ ఘటన జరిగిందట.

ఖాన్ ప్రేలాపన

"ఈ 'ఉదంతం' గురించి ఆశ్చర్యపడాల్సిందేమీ లేదు ఇందుకు సంబంధించిన సమాచారం యేమీ మాకింకా అందలేదు. దక్షిణవియత్నాం భద్రతపైనా, అంతర్జాతీయ రంగంపైనా దాని ప్రభావం వుండితీరుతుంది ' అంటూ దక్షిణ వియత్నాం ప్రధాని ఖాన్ నిన్నరాత్రి వ్యాఖ్యానించాడు.

'సామ్రాజ్యవాదుల కవ్వింపు చర్య

ఈ టోంకిన్ ఉదంతం సామ్రాజ్యవాదులు వియత్నాం ప్రజా రిపబ్లిక్‌పై తలపెట్టిన మరో ప్రమాదకరమైన కవ్వింపుచర్య అంటూ 'నాయిస్ అప్ వియత్నాం' రేడియో వ్యాఖ్యానించింది.

ఉత్తర వియత్నాంపై మరో సైనిక దాడి జరిపేటందుకే అమెరికన్ సామ్రాజ్యవాదులు ఈకపటాలాడారు. వియత్నాంప్రజానీకంలాంటి నేరాలను సహించబోదు. యాభత్తు ప్రపంచ ప్రజ కూడా వారి సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటానికి వత్తాసుగా నిలుస్తారు అంటూ ఆ తగు ఏర్పాట్లు చేయాలని సలహా ఇచ్చారు.

అమెరికా రేడియో వ్యాఖ్యానించింది

విదేశాంగమంత్రి ఖండన

'అమెరికా మా దేశంపై పరికొత్త యుద్ధ దర్యలకు పూనుకుంటున్నది" అంటూ ఉత్తర వియత్నాం విదేశాంగమంత్రి సుమీకథాయ్ జెనీవా సభ సహాధ్యక్షులకు ఒక సందేశం పంపాడు. యీసందేశాన్ని హానోయ్ రేడియో ప్రసారం చేసింది.

ఇది ఆగస్టు 5 నాటి దర్యలనేపోలివున్నది వాటిని వివారించేటందుకు జెనీవా సభలో పాల్గొన్న రాజ్యాలన్నీ గట్టి దర్యలు తీసుకోవాలి. ఈ కవ్వింపు దర్యలను నివారించాలి.

సామ్రాజ్యవాదులే ఈ దుష్ట దర్యలకు పరిణామాలకు బాధ్యులు ఉత్తర వియత్నాం ప్రజానీకం వాటిని గట్టిగా త్రిప్పి కొడ్తుంది. అని ఆయన అన్నాడు.

ఇంకా దర్యాప్తు చేస్తున్నారట!

వాషింగ్టన్, సెప్టెంబరు 20

టోంకిన్ ఉదంతం గురించి తమ దర్యాప్తు యింకా సాగుతూనే వుందని. అమెరికా విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు నిన్న చెప్పారు.

ఉ. వియత్నాంపై అమెరికా కవ్వింపు

పీపుల్స్ డైలీ ఖండన

పారిస్ సెప్టెంబర్ 20

'ఉత్తర వియత్నాంపై అమెరికా దుర్మార్గమూను చైనా తనపై జరిగిన దుర్మార్గమణగానే పరిగణించుతుంది'అంటూ చైనా కమ్యూనిస్టుపార్టీ అధికార పత్రిక 'పీపుల్స్‌డైలీ'చేసిన వ్యాఖ్యను నిన్న సభ చైనావార్తాసంస్థ ప్రకటించింది.

'ఉత్తర వియత్నాంపై అమెరికా జరిపే దురాగతాల్ని చైనా ప్రజలుచూస్తూ పూరుకోరు, సామ్రాజ్యవాదుల్ని త్రిప్పికొట్టేటందుకు ఉత్తర వియత్నాం తీసుకొనే చర్యలకు 65 కోట్లమంది చైనా ప్రజల అండదండలుండి తీరుతాయి.

"దురాక్రమణను విస్తరించడానికి అమెరికా జరుపుతున్న యీ సన్నాహం చాలా ప్రమాదకరం, అదివారికే ముప్పుతెచ్చి పెడ్తుంది.

"గత ఆగస్టులో జరిగిన ఘటనల తరువాత అమెరికా యీ ప్రాంతం అంతటా పెద్ద ఎత్తున యుద్ధ సన్నాహాలు చేస్తున్నది, ఆగ్నేయాసియాలో మరిన్ని దురాక్రమణ చర్యలకుసిద్ధపడుతూ వుంది"అని అప్రతిక్రవాసింది.

చైనా ఉపప్రధాని ప్రకటన

'ఉత్తర వియత్నామ్‌పై దాడిని మాపై దాడిగానే పరిగణించుతాం. చైనా ప్రజలు ఈ పరిణామాలను చాలా జాగ్రత్తగా పరిశీలిస్తున్నారు.

"సామ్రాజ్యవాదులు కుట్రతంత్రతో జరిపే కోయంబత్తూరు సెప్టెంబరు 19

కార్మికులచే బియ్యం నిల్వల స్వాధీనం

తమకు మొండిచేయి చూపిన షాపులనుండి రు. 3 వేల ధాన్యాన్ని బయటికి లాగిన ఘటన

బియ్యం నిల్వలులేనని చెప్పి తమకు తొంటి చెయ్యి చూపిన షాపుల నుండి నిన్న ఇ

రేడియో

మంగళవారం, సెప్టెంబరు22
శక 1886 ★ భాద్రపద 31

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉదయం: 6-30 సుప్రభాతం, ప్రసార వికాసాలు 6-40 అం. వా: 6-45 భక్త చింతామణి శతకపఠనం 6-55 సూక్తి ముక్తావళి 7-00 శె. వా 7-15 భజనరంగం; 7-30 మల్లికార్జున మన్సూర్, 8-00 అం. వా: 8-15 ప్రాంతీయ; 8-30 ఆకాశ్ప్రకాశమూర్తి; 9-00 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం 11-30 వాద్య సంగీతం, 11-45 హై. రిలే 12-15 వార్తలు-వ్యాఖ్యలు, 12-30 కార్మికులకు- హై రిలే; 1-00 స్త్రీల కార్యక్రమం 1-30 గానసుధ; 1-40 హిం. వా; 1-50 శె. వా; 2-00 ప్రసార సమాప్తి

సాయంత్రం: 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాం. వా: 6-15 ప్రస్తుతాంశం 6-20 గ్రామస్థులకు 7-00 శె వా, 7-15 గ్రామస్థులకు 7-30 ఫిల్మ్‌సంగీతం, 7-45 హై. రి, 8-00 విసువీధి - కదంబ కార్యక్రమం 8-30 శ్రోతల ఉత్తరాలకు జవాబులు; 8-45 సరస వినోదిని - సమస్యా పూరణం. 8-55 ప్రస్తుతాంశం; 9-00 అం. వా: 9-15 ఆంగ్లమున, 9-25 విరామ సంగీతం 9-30 గమోఫోన్యానం - హరికథా కాలక్షేపం; 10-30 అం. వా: 10-35 వాతావరణసూచన, సమాప్తి - జన గణ మన.

హైద్రాబాద్ - ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉదయం: 6-30 సుప్రభాతం, కార్యక్రమ వివరణ 6-40 అం. వా: 6-45 వి, రిలే, 6-55 సూక్తి ముక్తావళి: 7-00 శె. వా: 7-15 నంకీర్తనం; 7-30 బి. శివనేశ్వరి; 7-45 రాగమంజరి; 8-00 అం. వా 8-15 విజయవాడ వలె; 8-30 విజయవాడ వలె; 9-00 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 11-45 ఉన్నత పాఠశాలకు; 12-15 సుగం సంగీత్; 12-30 కార్మికులకు: కార్మికులు - రక్షణ ఆరోగ్య వసతులు: 1-00 వి. రిలే; 1-30 వాద్యగోష్ఠి - విలయ విద్వాంసులు; 1-40 హిం. వా: 1-50 శె. వా: 2-00 వాతావరణ సూచన - సుగం సంగీత్; 2-10 ఉ వా: 2-20 సుమతి ముటాట్కర్; 2-30 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 6-00 స్థానిక ప్రకటనలు; 6-05 ప్రాం. వా: 6-15 ప్రస్తుతాంశం; 6-20 హై. వి వలె; 7-00 శె వా; 7-15 హై ఉ వలె; 7 30 నగర శ్రోతలకు; 7-45 రేడియో వార్తాహిని, 8-00 మీరు కోరిన పాటలు; 8-30 హిందీ - వున్నత సమీక్ష, 8-45 ఈ మానవ పాట; 8-50 ఈ రోజు పార్లమెంటు సమీక్ష, 8-55 ప్రస్తుతాంశం; 9-00 అం. వా; 9-15 ఉ. వా: 9-30 ఎన్. సి. సత్యనారాయణ 10-00 బయాల్; 10-30 అం. వా; 10-35 ప్రసార సమాప్తి - జన గణ మన,

హైద్రాబాద్ - బి

కడప
265 1 మీ (1130 కిలోసై)
విశాఖపట్నం
322 8 మీ (930 కిలోసై)

సాయంత్రం 6-00 నుంచి రాత్రి 9-30 వరకు

39 42 మీ (8355 కిలోసై)
(హైదరాబాద్ మాత్రమే)
ఉదయం: 6-30 హై ఎ.వలె; 7-45 సమాప్తి.
49 02 మీ (6120 కిలోసై.)
8-00 హై. ఎ. వలె; 9-00 సమాప్తి.
42 02 మీ (7140 కిలోసై)

మధ్యాహ్నము: 11-45 హై ఎ వలె; 2-10 బి శివనేశ్వరి 2-30 ప్రసారసమాప్తి

సాయంత్రం: 6-00 హై. ఎ వలె; 6-20 గ్రామస్థులకు, 7-00 శె వా: 7-15 గ్రామస్థులకు 7-30 అ ద్రదేశపు జానపద గేయాలు, 7-45 హై. ఎ. వలె 8-30 బి శివనేశ్వరి; 8-45 హై ఎ. వలె; 9-15 విజయ వీచిక; ప్రజా సన్నాహము - రచయితలు రూపకం; 9-30 హరికథ - వి రిలే; 10-30 హై. ఎ. వలె, 10-35 సమాప్తి - జన గణ మన.

మద్రాస్ - బి

211 3 మీ (1420 కిలోసై)
60 98 మీ (4920 కిలోసై)

ఉదయం: 6-40 అం. వా: 6-45 మ. ఎ వలె; 7-00 శె. వా: 7-15 సంగీత మంజరి, 7-30 చిత్తూర్ సుబ్రహ్మణ్య పిళ్లే; 8-00 అం. వా, 8-15 ప్రసార సమాప్తి.

211.3 మీ 1420 కిలోసై
41 90 మీ 7160 కిలోసై

మధ్యాహ్నం: 12-00 కార్మికులకు, 12 30 ప్రసార సమాప్తి

1-00 వసంతా రావువేదర్; 1-30 అం వా: 1-40 గీతమంజరి; 1-50 శె. వా: 2-00 ప్రసార సమాప్తి

211 3 మీ (1420 కిలోసై)
60 98 మీ (4920 కిలోసై)

సాయంత్రం: 5-30 పాశ్చాత్య సంగీతం; 6-00 అం. వా, 6-05 మ ఎ వలె, 6-20 వాతావరణ సూచన, స్థానిక ప్రకటనలు, వాణిజ్యవార్తలు (ఆంగ్లం); 6-30 కార్యక్రమ వివరణ - తమిళం; 6-35 అల్. వేదవల్లి 7-00 శె. వా: 7-10 వీణ, వేణువు - విలయ విద్వాంసులు 7-30 పీరియల్ స్కెచ్-తమిళం 8-50 ఈ రోజు పార్లమెంటు సమీక్ష; 8-55 ప్రస్తుతాంశం 9-00 అం. వా: 9-30 ఆంగ్లమున; 10-30 అం వా: 10-35 ప్రసార సమాప్తి - జన గణ మన.

దొంగ వారంటుచూపి ఒక టూస్వామిని దోచుకోజూచిన నలుగురు దుండగులను నెల్లూరు పోలీసులు అరెస్టు చేశారు.

ఢాకాలో విద్యార్థులపై పోలీసు కాల్పులు

ఢాకా, సెప్టెంబరు 19

ఢాకాలో నిన్న విద్యార్థి ప్రదర్శకులపై, పోలీసులు కాల్పులు జరిపారు. ఫలితంగా ముగ్గురు విద్యార్థులు ప్రమాదకరమైనగాయాలు తగిలాయి

నిన్న ఉదయం పాతఢాకాలోని నర్దాన్‌హాట్ ప్రాంతమునగల జగన్నాథకాలేజీవద్ద ప్రదర్శనలు జరుపుతున్న విద్యార్థులను వారి ప్రదర్శనలతో కలిసిన ప్రజలను చెదరగొట్టుటకు మొదట పోలీసులు లాఠీఛార్జీ చేయుచేగాక బాష్పవాయువును తుం ప్రయోగించారు. కాని ఫలితం లేకపోయేసరికి పోలీసులు వారిపై తుపాకులు కాల్చారు

అనేకమంది ప్రదర్శకులలో సహా పోలీసువారు కూడా ఈ ఘర్షణలలో గాయపడ్డారని అనధికార వార్తల ద్వారా తెలుస్తూవున్నది

ఈ ప్రదర్శనలు ఆరంభకుముందు రోజున జరిగిన 'విద్యార్థి దినోత్సవ ప్రదర్శనలలో భాగంగా జరిగాయి

పోలీసులకు విద్యార్థులకు అనేక గంటల పాటు జరిగిన మర్దనల ఫలితంగా ఆ ప్రాంతంలోని వ్యాపారమంతా స్తంభించిపోయింది ఢాకాలోని పాఠశాలలకు కాలేజీలకు రేపటి నుండి దసరా సెలవులు యిచ్చి వేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు.

రాష్ట్రంలో విద్యార్థుల ప్రదర్శనలకు సంబంధించిన వార్తలను వేటిని స్థానిక భాషా పత్రికలలో ప్రకటించరాదని అధికారులు నిషేధించారు. ప్రభుత్వాధికారుల ఈ నిర్బంధ దర్శకు నిరసనగా ఈ రోజున వెలువడిన పత్రికల యొక్క మొదటి పేజీలు నల్లని బోర్డరుతో పూర్తి కాళీగా వదలివేయ బడ్డాయి.

తమ కోర్కెలు అంగీకరించాలని, స్కూలు జీతాలను పెంచవలసిందిగా సూచనలు జేసిన విద్యా సంస్కరణల కమిషను నివేదికను పూర్తిగా నిరాకరించాలని విద్యార్థులు ఈ ప్రదర్శనలు జరిపారు.

శనివారంకూడా సంఘర్షణలు

నిన్నటి పోలీసు కాల్పులకు నిరసనగా ఈనేల విద్యార్థులు ప్రదర్శనలు జరిపారు. పోలీసులు వీటిని చెదరగొట్టి ప్రయత్నించగా సంఘర్షణలు జరిగాయి కొంతమంది విద్యార్థి నులతో సహా 25 మంది విద్యార్థులు గాయపడ్డారు.

రాజమండ్రిలో మంచినూనె ధర పెరుగుదల

రాజమండ్రి, సెప్టెంబరు 17

వారం రోజుల క్రితం రాజమండ్రి మార్కెట్‌లో నుమారు 40 రూపాయలు అమ్మిన మంచినూనె డబ్బా ఈ రోజు కి 50 రూపాయలు అమ్ముకోంది, ఇంకా ధర పెరుగుతుందంటున్నారు. (వి వి.)

లుముంబా యూనివర్సిటీ విశిష్టత

రాధాకృష్ణ వివరణ

మాస్కో, సెప్టెంబరు 19

లుముంబా మైత్రి విశ్వవిద్యాలయ ప్రాంగణంలో నిన్న రాష్ట్రపతి రాధాకృష్ణ గౌరవార్థం ఒక సభ ఏర్పాటుచేశారు.

భారతదేశంతో సహా మొత్తం 82 దేశాలకు చెందిన విద్యార్థులు ఈ విశ్వవిద్యాలయంలో ఉన్నతవిద్య నభ్యసిస్తున్నారు

ఈ సభలో డాక్టరు రాధాకృష్ణ ప్రసంగిస్తూ "జాతీయత అన్నది జాతుల మధ్య అనుబంధం గానే వుండాలిగాని, అవరోధంగా తయారు కారాదు' అని వివరించారు.

జాతుల మధ్య స్నేహం వృద్ధి చెందడానికి లుముంబా విశ్వవిద్యాలయం వంటివి ఆసారంగా తోడ్పడగలవని ఆయన ఉద్ఘాటించారు.

జౌళి యంత్ర పరిశ్రమ అభివృద్ధి

కేంద్ర మంత్రి ఆశాభావం

న్యూఢిల్లీ సెప్టెంబరు 20

1968 వ సంవత్సరంలో మన దేశంలో 19 కోట్ల రూపాయలు జౌళి చేనేత యంత్రాలు తయారైనవి 1965-66లో ఉత్పత్తి 27 కోట్లకు పెరుగుతుందని భారీ యింజనీరింగ్ పరిశ్రమల యూనియన్ మంత్రి టి యస్ సింగ్ జౌళిపరిశ్రమ అభివృద్ధిసంస్థకు నిన్న ప్రారంభోత్సవం చేస్తూ చెప్పారు.

ఈ పరిశ్రమకు అవసరమైనంత ఉక్కు, దుక్కు, యినుము సరఫరా చేసే ఎడయమూ ఆర్థిక తోడ్పాటు విషయంకూడా ప్రభుత్వం పరిశీలిస్తుందనీ, అయన అన్నారు

వాణిజ్యమంత్రి శ్రీ మానుభాయ్‌షా మాట్లాడుతూ యీ పరిశ్రమలో మేలురకం యంత్రాలు తయారు కావాలనీ విదేశాల్లో బాడాటికి తగినంత గిరాకీ వుంటుందని చెప్పారు.

అస్సామ్‌లో రైలు ప్రమాదం

8 మంది దుర్మరణం

గౌహతి, సెప్టెంబరు. 19

అస్సామ్ రాష్ట్రంలో గౌహతి నగరానికి సలలై మైళ్ళ దూరంలో ఈవేళ సాయంత్రం ఒక రైలు ప్రమాదం జరిగింది ఈ ప్రమాదంలో ఎనిమిదిమంది దనిపోయారు. మరొక 28 మందిగా యువకులు. కామరూప్ ఎక్స్‌ప్రెస్ రైలుబండి. లక్నో ఎక్స్‌ప్రెస్ రైలుబండి ఎదురుపెదురుగా ఢీకొన్నందువల్ల ఈ ప్రమాదం జరిగిందని తెలుస్తూంది

ఆసిఫాబాద్ తాలూకాలో కలరా ఉధృతి

230 మంది మరణం

ఆసిఫాబాద్, సెప్టెంబరు 20

ఆసిఫాబాద్ జిల్లాలోని చెన్నూరు, సిర్పూర్‌కాగజ్‌నగర్, బల్లార్షా, మంచిర్యాల్ రామకిష్టాపురం, రెడ్డాంబల్లి, గుండి, సుదదాపూర్, మోడిగ్రామాలలో యిటీవల కలరా వ్యాధి విస్తారంగా వ్యాపించింది. ఇంతవరకు 230 మంది మరణించారు.

రోగుల చికిత్సకుగాని వ్యాధి సోకకుండా ముందు తీసుకొనేజాగ్రత్తలనుగాని అధికారులు అమలు జరపలేకపోయారు.

కలరా వ్యాప్తితో పాటు, యీ జిల్లా అంతటా తిండిగింజలకుకూడా కటకట చాలా హెచ్చుగా వుంది.

ఈ పరిస్థితిని అదుపులోకి తెచ్చేటందుకు ప్రభుత్వం వెంటనే పూనుకోవాలని, అధిలాబాద్ జిల్లా రైతుసంఘ కార్యదర్శి శ్రీ పి. నరసయ్య విజ్ఞప్తి చేస్తున్నారు.

మైసూరు విద్యుత్ ఇంజినీయరు దుర్మరణం

బాంబ్లన్‌పేట, సెప్టెంబరు 20

మైసూరురాష్ట్ర ఎలక్ట్రిసిటీబోర్డుకు చెందిన అసిస్టెంట్ ఇంజినియర్ శ్రీ వి. కె బలరామ్ దారుణ ప్రమాదానికి గురయి మరణించారు. ఈ నెల 15 వ తేదీన ఒక హైవోల్టర్ వైర్ తగిలి, అయనవల్లకాలిపోయింది. నిన్న మరణించారు.

రాష్ట్రపతి టెలివిజన్ ప్రసంగం

(1 వ పేజీ తరువాయి)

అణుయుద్ధం వస్తే మానవ నాగరికతయావత్తూ తుడుచుకుపోతుందని విజ్ఞానవేత్తలు చెప్తున్నారు

"అయుద్ధానంతరం మనుష్యులు కొందరు మిగలవచ్చు కాని భయంకర రోగాల బారిన పడి వారు బ్రతికినకన్న తనిపోవడమే మేలు అనేటట్లుంటాయి.

'ఇల్లాంటి పద్దంలోయుద్ధం పట్టి పిచ్చితనం, పరిజ్ఞానంగల ప్రపంచ నాయకులంతా ఆ విషయాన్ని గుర్తించారు. యుద్ధాన్ని నివారించడానికి శక్తికొలదీ వనిచేస్తున్నారు. విప్లవ ప్రారంభ దినాలలో శోక్యం తీసుకొన్న కారణంచేత మీదేశంలో పాశ్చాత్యరాజ్యాలంటే ఏర్పడిన అనుమానాలు ఆ దేశాలను గురించి బాగా తెలుసు కొన్నాక, వానితో అనుభవం కలిగాక తగ్గింది.

"అణ్వస్త్ర పరీక్షల పాక్షిక నిషేధ ఒడంబడిక మీద ఆగస్టు 5 వ తేదీన 109 దేశాలు సంతకం పెట్టేయి గత సంవత్సరం ఆబరు రోజున శ్రీ క్రుశ్చేవ్ ఒక ప్రతిపాదన చేశారు యుద్ధాన్ని నిరాకరిద్దామనీ, పరిహద్దు తగాదాలను పరిష్కరించుకొనేటందుకు ఆయుధ దాడులు కాకూడదనీ ఆయన అన్నారు. ఇటీవల విశ్వశాంతి బలాన్ని ఏర్పరచాలని మరో ప్రతిపాదన చేశారు.

'ఈ నాడు ప్రపంచంలో శాంతికి రెండే రెండు ఆటంకాలున్నాయి. వలస విధానమూ, జాతి విభేదమూను సాధ్యమైనంత త్వరలో వలసవ్యవస్థనంతనూ రద్దుపరచాలని బరాసలో శ్రీ క్రుశ్చేవ్ ప్రతిపాదించారు జాతి విదక్షణ దర్శలన్నింటినీ బరాస ఖండించింది ప్రపంచంలో ఆయుధాలు లేకుండా పోవాలంటే, ప్రపంచంలో శాంతికావాలంటే అన్ని జాతుల మధ్య సహకారత్వం ఏర్పడాలంటే మూడువిషయాలు ప్రధానం అందరికీ రాజకీయ స్వాతంత్ర్యం కావాలి, అందరికీ ఆర్థిక స్వాతంత్ర్యం కావాలి అందరికీ సృజనాత్మక క్రియా స్వాతంత్ర్యం కావాలి ఈ విషయంలో జాతులు ఒకరొకరికి సాయం చేసుకోవాలి

'స్వార్థపరత్వం. దురభిమానం, విస్తృతార్థ, అర్థంలేని పట్టుదలలు ఇవి జాతులు తమకుతామే మహోన్నతం, మహోత్తమంగా భావించుకొనేలాగ చేస్తాయి

అటువంటి దురహంకార పూరితమయిన జాతీయ దురభిమానమే మన ఇరుగు పొరుగులను శత్రువులనుగా భావింపచేస్తుంది

'మానవత ఏదీ గాత్రమంకాదు ఇటీవల సోవియట్ యూనియన్ మేధస్సుకు, కళలకు ఆర్థిక విజయాలకూ ఎక్కువ ప్రాముఖ్యం చూపుతూంది. బుద్ధి గతమూ, కళాత్మకమూనైన ఉన్నత జీవితానికి మూలం, కీలకం ఆలోచనా స్వాతంత్ర్యం, సోవియటు యూనియనులోనూ ఇతర దేశాలలోనూకూడ మేధావుల మధ్య సహకారమూ, పాంస్కృతికాత్మకతా విస్తరిస్తూంది,

"పై విద్యం,శాంతి,సాంస్కృతిక సహకారం, అంతర్జాతీయవగాహన ప్రపంచంలో దృఢంగా విస్తరించే దుండుకు మనం ప్రయత్నించాలి

మా పరిశ్రమలను, మా ఆర్థిక వ్యవస్థను వృద్ధిపరచుకొనేటందుకు సోవియట్ యూనియన్ తోడ్పడి ది. అంతకంటె ముఖ్యంగాయావత్ప్రపంచ దేశాలమధ్య శాంతి, సహకారం నెలకొల్పేటందుకై మనం ఐక్యతతో కృషి చేస్తున్నాం

న్యాయ, నీతి విషయాల బలంమీద ప్రపంచ వ్యవస్థను నిర్మించాలనే మహత్తర కృషిలో మన రెండు దేశాలూ పనిచేస్తున్నాయి. ఈ విషయాలు విజయం భౌంతాయి ప్రపంచంలో శాంతియుతంగా సహకరించుకొనే దశ వస్తుంది. మనకా విశ్వాసం వుంది. నమస్తే '

పార్లమెంటు సభ్యుల జీతాల హెచ్చింపు

రాజ్యసభలో బిల్లు ఆమోదం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 18

పార్లమెంటు సభ్యుల జీతాన్ని, దినభత్యాన్ని పెంచటానికై కాంగ్రెస్ సభ్యుడు ప్రవేశ పెట్టిన బిల్లును రాజ్యసభ నేడు ఆమోదించింది బిల్లు మూలంగా పార్లమెంటు సభ్యుల జీతం రు 400 నుండి 500 కు, రోజుభత్యం 21 నుండి 31 కి పెంచుతారు

బిల్లును ఇదివరకే లోక్‌సభ ఆమోదించింది. అయితే రాజ్యసభ, బిల్లును 1964 జూన్ 1 నుండి అమలుజరపాలనే సవరణతో ఆమోదించింది

హెచ్చించిన కొత్త జీతానికి మాకు పాత జీతమే తీసుకోదలచిన సభ్యుడు అలాగే చేయడానికి వీలుకల్పించే క్లాజును రాజ్యసభ బిల్లు నుండి తొలగించింది

ఈ మార్పులతో బిల్లు మళ్ళా లోక్‌సభలో ప్రవేశ పెట్టబడుతుంది

సభ బిల్లును ఆమోదించటానికి వ్యవధి లేకుండా జేయడానికై శ్రీ టూపేస్ గుప్త ఏకధాటిగా గంటలతరబడి ప్రసంగించడానికి పూనుకొన్నందువల్ల గత సమావేశంలో బిల్లు ఆమోదింపబడలేదు

బిల్లును శ్రీ టుపేస్‌గుప్త, యస్. యస్ ఏ. సభ్యుడు శ్రీ ముల్కా గోవిందరెడ్డి ప్రభృతులు తీవ్రంగా వ్యతిరేకించారు.

ధరలు విపరీతంగా పెరిగి త్రణజలకు పూట గడవటమే కష్టంగా వున్న ప్రస్తుత పరిస్థితిలో పార్లమెంటు సభ్యులు ఇలా తమ జీత భత్యాలు పెంచుకోవడం అన్యాయమూ నీతిబాహ్యమని శ్రీ టూపేస్‌గుప్త విమర్శించారు.

'అభివృద్ధి పథకాలకు, ఉత్పత్తికి సంబంధంలేని వ్యయాన్ని తగ్గించుకోవలసిందిగా ప్రధాని శాస్త్రి విజ్ఞప్తి చేశారు నిరాడంబరమైన జీవితాన్ని గడపాలనేది మహాత్మా గాంధీ ఆదేశం అటువంటప్పుడు మనం జీతాలు పెంచుకోవడం న్యాయమా అని ప్రశ్నించారు. శ్రీ టుపేస్‌గుప్తా.

కేంద్ర నిఘా ఉద్యోగులుగా నటించి డబ్బు కాజేయ జూచిన వారి అరెస్టు

నెల్లూరు, సెప్టెంబరు 19

కేంద్ర విమానదళానికి చెందిన వారివలె నటించి ఇక్కడకు సమీప గ్రామంలోని ఒక భూస్వామికి బూటకపువారంటూనుచూపి, అతని వద్ద సొమ్ము అపహరించ ప్రయత్నించిన నల్గురు మోసగాళ్ళను నేడు పోలీసులు ఇక్కడ అరెస్టు చేశారు.

వీరు ఆ భూస్వామివద్ద రు 20,000 నగదు అయిదువేలు విలువచేసే నగలు అపహరించారు.

పోలీసులు చెప్పినప్రకారం వీరు భూస్వామి వద్దగల దొంగనిల్వ డబ్బును పట్టుకొనుటకు సహకరించబడినట్లు అతనిపై వారంటును తీసుకవచ్చామని చెప్పినట్లు తెలుస్తూంది

ఈ నల్గురు మోసగాళ్ళలో ఒకడు ఆ గ్రామస్థుడే అయిన కాసు సుందర్రావు మిగతా ముగ్గురు పిట్టల వెంకటసుబ్బయ్య యస్ వంకానగోపాల్ (నెల్లూరు), కె. ప్రకాశరావు (కృష్ణాజిల్లా) అని తెలుస్తుంది.

కరువు భత్యం రు. 25 లు పెంచాలి

కేరళ లోయర్ గ్రేడ్ ఉద్యోగుల డిమాండ్

అలెప్పి సెప్టెంబర్ 20

జీవితావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిన దృష్ట్యా తమ కరువుభత్యంలో 25 రూపాయలు హెచ్చించాలని కేరళ లోయర్ గ్రేడ్ ఉద్యోగుల అసోసియేషన్ నిన్న యిక్కడ జరిగిన సమావేశంలో ప్రభుత్వాన్ని డిమాండు చేసింది.

బిరేన్ మిత్రాను అధికారంలో ఉంచడం అవాంఛనీయం

అఖిలభారత అవినీతి నిరోధక సభ తీర్మానం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 19

ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ బిరేన్ మిత్రాను ఇంకా ముఖ్యమంత్రిగా అధికారంలో ఉంచడంతగదనీ, ఆయనను వెంటనే ఆ పదవి నుండి రాజీనామా యిప్పించాలని ఇక్కడ జరుగుతున్న అవినీతి నిరోధక మహాసభలో డిమాండు చేశారు.

స్వతంత్రపార్టీ వారి మిత్రవరలకు చెందిన కొంతమంది పార్లమెంటు సభ్యులు కాసనసభ్యులు ఈ సభను ఏర్పాటు చేశారు.

రాజకీయ ఉన్నత పదవులలో గలవారి అవినీతి, లంచగొండితనాల గురించి సభవారు ఆమోదించిన తీర్మానంలో పై విధంగా తెలియజేశారు. శ్రీ మిత్రాను ఇంకా పదవిలో కొనసాగించ జేయడాన్ని ఒరిస్సా కాంగ్రెస్ శాసనసభాపార్టీ నిర్ణయాన్ని వీరు దర్శిస్తారు. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ రాజగోపాలన్ ప్రధాని శ్రీ శాస్త్రిని నేడు కలుసుకొని ఒరిస్సా పరిణామాల గురించి మాట్లాడారు. శ్రీ కామరాజ్‌తో పెరిసోస్‌పై సంతోషించారు

ఈ ఎన్నికకు ఎ ఐ సి సి పరిశీలకుడుగా వెళ్ళిన శ్రీ అమ్యూమోహన్, తిరిగి నాయకుడుగా ఎన్నికైన శ్రీ బిరేన్‌మిత్ర ఏమి చెబుతారో విని ఆ తరువాత ఈ విషయంపై కాంగ్రెసు పార్లమెంటరీబోర్డు ఒక నిర్ణయానికి రాగలదని ఇక్కడ పరిశీలకులు అంటున్నారు

శ్రీ బిరేన్‌మిత్ర రాజీనామా చేయడానికి కేంద్ర పార్లమెంటరీబోర్డు లోగడ ఆమోదించింది.

శ్రీ బిరేన్‌మిత్రా నిజంగానే రాజీనామా చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు వీరు భావించారట అందువేత కొత్త నాయకుని ఎన్నిక గురించి తగినంత పావధానంగా ఆలోచించడానికి సెప్టెంబరు 11 న జరపదలచినఒరిస్సా కాంగ్రెస్ శాసనసభ పార్టీ సమావేశాన్ని కేంద్ర కాంగ్రెస్ పార్లమెంటరీబోర్డు ఈ ఉద్దేశతోనే వాయిదా వేయించిందట.

కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డు సమావేశం

కాంగ్రెస్ కేంద్రపార్లమెంటరీబోర్డు సమావేశం అక్టోబరు మొదటి వారంలో ఇక్కడ జరుగుతుంది. శ్రీ బిరేన్‌మిత్రచే ముఖ్యమంత్రి పదవి బాధ్యతను కొనసాగించ జేయాలన్న ఒరిస్సా కాంగ్రెస్ శాసనసభాపార్టీ నిర్ణయాన్ని వీరు దర్శిస్తారు. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ రాజగోపాలన్ ప్రధాని శ్రీ శాస్త్రిని నేడు కలుసుకొని ఒరిస్సా పరిణామాల గురించి మాట్లాడారు. శ్రీ కామరాజ్‌తో పెరిసోస్‌పై సంతోషించారు

ఈ ఎన్నికకు ఎ ఐ సి సి పరిశీలకుడుగా వెళ్ళిన శ్రీ అమ్యూమోహన్, తిరిగి నాయకుడుగా ఎన్నికైన శ్రీ బిరేన్‌మిత్ర ఏమి చెబుతారో విని ఆ తరువాత ఈ విషయంపై కాంగ్రెసు పార్లమెంటరీబోర్డు ఒక నిర్ణయానికి రాగలదని ఇక్కడ పరిశీలకులు అంటున్నారు

శ్రీ బిరేన్‌మిత్ర రాజీనామా చేయడానికి కేంద్ర పార్లమెంటరీబోర్డు లోగడ ఆమోదించింది.

శ్రీ బిరేన్‌మిత్రా నిజంగానే రాజీనామా చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు వీరు భావించారట అందువేత కొత్త నాయకుని ఎన్నిక గురించి తగినంత పావధానంగా ఆలోచించడానికి సెప్టెంబరు 11 న జరపదలచినఒరిస్సా కాంగ్రెస్ శాసనసభ పార్టీ సమావేశాన్ని కేంద్ర కాంగ్రెస్ పార్లమెంటరీబోర్డు ఈ ఉద్దేశతోనే వాయిదా వేయించిందట.

శ్రీ బిరేన్ మిత్రా ఎన్నికపై ఖండన

శ్రీ బిరేన్‌మిత్రాను తిరిగిశాసనసభ కాంగ్రెస్ పార్టీ నాయకునిగా ఎన్నుకున్న వార్త తమకు తీవ్రమైన ఆహతంగా తగిలిందని ఒరిస్సా పార్లమెంటు సభ్యులు శ్రీ పి కె దేవో, శ్రీ లోక్‌నాథ్ మిశ్రాగార్లునేడొక ప్రకటన చేశారు. వీరు ఒరిస్సామంత్రులు అవినీతిగురించి రాష్ట్రపతికి లోగడనే ఒక మెమొరాండం సమర్పించారు.

పార్లమెంటులో ప్రధాని శ్రీ శాస్త్రి చెప్పిన మాటల పేరా తడి ఆరకుండానే ఒరిస్సా ముఖ్యమంత్రిగా తిరిగి బిరేన్ మిత్రా ఎన్నుకోబడటమంటే ఆయనకు రాజీనామా చేయాలన్న విషయాన అతిలాక ఇన్నట్టు కనబడదని వారు తెలియజేశారు. అందుచేత కేంద్ర ప్రభుత్వం శ్రీ బిరేన్ మిత్రాపై వచ్చిన ఆరోపణల గురించి విచారించాలని కోరారు.

నల్లగొండజిల్లా యువజన సదస్సు

త్వరలో జిల్లామహాసభను జరపడానికి నిర్ణయం

సూర్యాపేట, సెప్టెంబరు 17

నల్లగొండజిల్లా యువజన సదస్సు సెప్టెంబరు 16 న శ్రీ దాసరి సత్యనారాయణ రెడ్డి (మాజీ సమితి అధ్యక్షులు) గారి అధ్యక్షతన జరిగింది. సమావేశాన్ని శ్రీ వి. ధర్మవిషం ఎం, ఎల్ ఎ, గారు ప్రారంభిస్తూ ప్రచండ యువజన సమాజ్య ఆశయాల గురించి వివరించారు. యువజనసంఘం దేశవ్యాపితంగాను, రాష్ట్రవ్యాపితంగాను కొన్ని సంవత్సరాలనుండి పని చేస్తున్నప్పటికీ, నల్గొండజిల్లాలాంటి రాజకీయ దరిద్రగలిగిన జిల్లాలో ఏర్పడలేదనీ ఇప్పటి కంటెనా యువకులు అలాంటిసంస్థను నిర్మించడం జిల్లా భవిష్యత్తు ఉజ్వలతను సూచిస్తుందని అన్నారు.

ఆ సదస్సుకు 40 మంది ప్రతినిధులు హాజరైనారు.

ఇందులో జిల్లా ఆర్గనైజింగు కమిటీ ఎన్నుకొనబడింది

ఆ కమిటీకి అధ్యక్షులుగా శ్రీ దాసరి సత్యనారాయణరెడ్డి ఉపాధ్యక్షులుగా శ్రీయుతులు రమణారెడ్డి (సర్వంచు యాదాగారుపల్లి మిర్యాలగూడెం తాలూకా) జగన్‌మోహన్ రావు (చిట్యాల హుజూర్‌నగర్ తాలూకా) ప్రధాన కార్యదర్శిగా శ్రీ పొన్నోటి నర్సింహారావు(చామపల్లి, సూర్యాపేట తాలూకా) కార్యదర్శిగా, శ్రీ రాజేశ్వరరావు (బండపాలెం. నల్లగొండ తాలూకా) ఎన్నుకోబడ్డారు. ప్రతి తాలూకాకు ఇద్దరు చొప్పున కార్యవర్గ సభ్యులు తీసుకోబడ్డారు.

సదస్సులో తాలూకాలవారీగ నిర్మాణ బాధ్యులను నిర్ణయించారు.

నల్లగొండజిల్లాలో యువజనసంఘ సభ్యత్వం జేర్పించి వెంటనే జిల్లామహాసభ జరుపుటకు నిర్ణయించారు.

నవంబరు 14-18 తేదీల్లో జరుగనున్న ప్రపంచ శాంతిమహాసభకు ఈ క్రింది వారు ప్రతినిధులుగా వెళ్ళాలని తీర్మానించారు, వీరు గాక తాలూకాలవారీ మరికొందరిని పంపుటకు కూడ తగు ప్రయత్నం చేయాలని శాంతి ప్రియులను కోరుతు తీర్మానించారు ప్రతినిధులుగా వెళ్ళువారిపేర్లు: జిల్లా సంఘాధ్యక్షులు శ్రీ డి. సత్యనారాయణ రెడ్డి, శ్రీయుతులు జగన్ మోహన్‌రావు, రమణారెడ్డి, పి. నర్సింహారావుగారలు.

కలరావల్ల ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఖండిస్తూ పాకడిపోలను ఏర్పరచాలని కోరుతూ కూడా తీర్మానించారు.

దక్షిణాఫ్రికా లో రాజకీయ ఖైదీల ఆత్మహత్యలు

పోలీస్ యమకింకరులు వారిని పెడుతున్న భయంకర హింస

జోహన్స్‌బర్గ్, సెప్టెంబరు 20

దక్షిణాఫ్రికా సి ఐ. డి పోలీసులు తన్ను విచారణచేసే సందర్భంలో వారు పెడుతున్న బాధలకు తట్టుకోలేక నిడవ అంతస్తునుండి కిటికీగుండా క్రిందికిదూకి ఆత్మహత్య చేసుకొన్న భారతీయుడు శ్రీ సురిమన్‌నలోజీ మరణంపై న్యాయవిచారణ జరిపించబోమని దక్షిణాఫ్రికా ప్రభుత్వం ప్రకటించింది.

మామూలుగా జరిగే శవపరీక్ష చేస్తాము కాని, నలోజీభార్య కోరినట్లు న్యాయవిచారణ జరగదని అధికారు లన్నారు.

90 రోజుల డిటెన్షన్ చట్ట క్రింద నలోజీని ఒ బ రి శాఖ బైదులో ఉంచారు. జోహన్స్‌బర్గ్ సి ఐ డి శాఖ ప్రధానకార్యాలయంలోని నిడవ అంతస్తులో అయన్ను విచారణజేస్తున్న సందర్భంలో పై పడున జరిగింది. శ్రీ నలోజీ పైనుండి క్రిందికిదూకి వెళ్ళబోయిన పడనను దోవపోతున్నవారంతా కళ్ళారా చూచారు సి ఐ డి వారు నలోజీని ప్రశ్నిస్తున్నప్పుడు అతను హఠాత్తుగా క్రిందికి దూకారని సి ఐ డి. శాఖ అధికారి బ్రిగేడియర్ వాన్ డెన్‌బర్గ్ అన్నారు

90 రోజులు డిటెన్షన్‌లోవుండగా సి ఐ.డి. పోలీసులు పెట్టే నారడ వడలేక ఆత్మహత్య చేసుకొన్నవారిలో శ్రీ నలోజీ మూడవవాడు

లోగడ ఇద్దరు ఆఫ్రికన్లు తమ్ము పోలీసులు దారుణ హింసకు గురిచేస్తున్నట్లు ఫిర్యాదులు చేశారు పోలీసులు తమ తలలపై ప్లాస్టిక్ సంచులుంచి, విద్యుచ్ఛక్తి ప్రసరణ ద్వారా విద్యుదాఘాతాలకు తమ ల్ని గురిచేస్తున్నారనీ, ఒంటరిగా బంధించి బూట్లతో తన్నడం మొదలగు హింసాకాండ సాగిందడం సర్వసాధారణమనీ,వీరంతా తెలియజేస్తున్నారు

90 రోజుల డిటెన్షన్ చట్టంక్రిందఅనేకమంది భారతీయులు ఖైదు చేయబడ్డారు దక్షిణాఫ్రికా కమ్యూనిస్టుపార్టీతో వీరికి సంబంధమున్నదని